RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 293 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం
06, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## భారతీయ సంప్రదాయం రమణీయం

**హోలీ శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్**



**హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు):** వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయ మైనదన్నారు. రాష్ట్ర, దేశ ప్రజలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ హోలీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుం దని సీఎం తెలిపారు. పిల్లా పెద్దా తేడాలేకుండా సింగిడి మిగతా... 2లో

## కులమతాలకతీతంగా..
# గురుకుల విద్య

- ప్రపంచంతో పోటీపడేలా శిక్షణ
- వెయ్యి గురుకులాల ఏర్పాటు...
- 6వేల కోట్లకు పైగా నిధులు : మంత్రి కెటిఆర్ వెల్లడి





**రాజన్నసిరిసిల్ల ,మార్చి6(ప్రజామంటలు):** కులమతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలకు గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంతో పోటీపడేలా పౌరులుగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా గురుకుల విద్యపైన 6వేలకోట్లకు పైగా నిధులను వెచ్చిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

మైనార్టీ విద్యార్థుల కోసం 204 గురుకుల ను ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షల ఖర్చు చేస్తున్నామన్నారు. సిరిసిల్ల పట్టణంలో మైనారిటీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల ఎమ్మెల్యే నిధులు రూ.1.10 కోట్లతో నూతనంగా నిర్మించిన ముస్లిం షాదీఖానా భవనాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక ముఖ్యమంత్రి సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కుల మతాలకతీతంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రజలను ప్రజలుగా చూశారే తప్ప మతం పేరు మీద కులం పేరు మీద ఎప్పుడు రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. మిగతా... 2లో

## కొండగట్టును దర్శించుకున్న రేవంత్

- ఆలయ అభివృద్ధికి తక్షణమే నిధులు ఇవ్వాలి
- అబద్ధాల వాగ్దానాలతో మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**జగిత్యాల,మార్చి6(ప్రజామంటలు):** కొండగట్టు ఆలయానికి తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేయాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సమయంలో రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ నాయకుడు మేడిపల్లి సత్యం ఉన్నారు. భక్తి ముసుగులో ఒకరు, అభివృద్ధి ముసుగులో మరొకరు దోచుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలోనే ప్రశస్థమైన దేవాలయం కొండగట్టు అని, అంజన్న ఆశీర్వాదం తీసుకొని 4 కోట్ల ప్రజలకు మేలు జరిగేలా కోరుకున్నానన్నారు. గుడిలో ఉన్న పూజారులు భక్తులను, కొండగట్టు అంజన్నను అబద్దాల వాగ్దానాలతో మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవిత హనుమాన్ చాలీసా పారాయణ చేసి..125 అడుగుల విగ్రహం కట్టిస్తానని మోసం చేసిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రీ, కొడుకు, కూతురు, దేవుళ్లను కూడా మిగతా... 2లో

## పోలీస్ శాఖతోపాటు అన్ని శాఖల్లో
# 33 శాతం రిజర్వేషన్లు

- ఆడబిడ్డల్లో ఆత్మస్థైర్యం కల్పించిన సిఎం కెసిఆర్
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత



**కరీంనగర్, మార్చి6 (ప్రజామంటలు):** ఆడబిడ్డలో ఆత్మస్థైర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. మహిళా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పోలీస్ శాఖతోపాటు ఇతర మిగతా... 2లో

## త్రిపుర సిఎంగా మరోమారు సాహా

**శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక**

**8న ప్రమాణం చేయనున్న మాణిక్**



**న్యూఢిల్లీ,మార్చి6(ప్రజామంటలు):** త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. తాజాగా జరిగిన శాసనసభపక్ష నేతగా ఆయన్ను ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి సాహా త్రిపుర గవర్నర్‌ను కలిసే అవకాశం ఉంది. దీంతో రెండోసారి మాణిక్ సాహా త్రిపుర సీఎం పీఠాన్ని అదిష్టించనున్నారు. 8 న సాహా ప్రమాణస్వీకారం మిగతా... 2లో

## తెలంగాణలో మార్పు కోసం
# ప్రవీణ్ పోరాటం

**కెసిఆర్ వైఫల్యాలే అస్త్రాలుగా విమర్శలు**

**ప్రజలను చైతన్యం చేసే లక్ష్యంతో అడుగులు**



**హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు):** ఐపిఎస్ పదవికి రాజీనామా చేసి బిఎస్పీలో చేరిన తరవాత రాష్ట్ర రాజకీయాల్లో ప్రవీణ్ కుమార్ పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. ఆయన నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాడుతున్నా పెద్దగా విజయం సాఇంచడం లేదు. సమస్యలపై పోరాడుతున్నా ఆయనను గుర్తించడం లేదు. మీడియా కూడా షర్మిలకు ఇస్తున్న ప్రాధాన్యం ప్రవీణ్‌కు ఇవ్వడం లేదు. ధనరాజకీయాల కారణంగా ఎస్టీఎస్టీ, బిసిలు కూడా ఒక్కతాటిపైకి రాలేకపోతున్నాయి. ఒకప్పుడు అంతోఇంతో ప్రభావం చూపిన బిఎస్పీ ఇప్పుడు యూపిలో కూడా పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. ఈ క్రమంలో తెలంగాణలో పగ్గాలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ఒంటరిపోరాటం చేస్తున్నారు. తన పోరాటంలో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనేక అంవ్శాలపైనా, కెసిఆర్ పాలనపైనా విమర్వలు గుప్పిస్తూ ఆందోళనలను చేస్తున్నారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణలో త్యాగాలు బహుజనులవి.. భోగాలు అగ్రవర్ణాలవా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ తీరు మారాలని, కొందరి తెలంగాణను అందరి తెలంగాణగా చేయడానికే తాను పోరాటం చేస్తున్నానని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలను ప్రత్యక్షంగా కలిసి, సమాజంలో వారి ప్రాధాన్యత ఏమిటో తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. బహుజనులకు రాజ్యాధికారం ఎందుకు కావాలో వీరందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడమే ప్రవీణ్ కుమార్ తన పోరాట లక్ష్యంగా చెప్పారు. మరో ఆర్నెల్ల కాలంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి. మిగతా... 2లో



## దేశ ప్రతిష్టను దిగజార్చింది బిజెపియే: రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి6(ప్రజామంటలు):** విదేశాల్లో భారత ప్రతిష్టను దిగజారుస్తున్నారంటూ బిజెపి చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. ఇటీవల కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో రాహుల్ ప్రసంగంపై బిజెపి విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70 ఏళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోడీ ప్రకటించడం తనకు గుర్తుందని, ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి మిగతా... 2లో

## 10 న ఢిల్లీలో కవిత దీక్షకు దేశ వ్యాప్తంగా
## మహిళలు సంపూర్ణ మద్దతు పలకాలి

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



**హైదరాబాద్ మార్చ్ 06(ప్రజా మంటలు):** లోక్ సభ, రాజ్యసభ, అన్ని రాష్ట్రాల్లోని అసెంబ్లీ, కౌన్సిల్ వంటి చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అప్పటి ఎంపీగా, ప్రస్తుత ఎమ్మెల్సీగా, జాగఅతి అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత అలుపెరగకుండా గత తొమ్మిదేళ్ళ కాలం నుంచి పోరాటం చేస్తున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీర్మానాన్ని ఆమోదించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి స్వయంగా అందజేశారని, తమ పార్టీ ఎంపీలు, కవిత లోక్ సభ, రాజ్య సభలో మహిళా రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాట చరిత్రను బిజెపి నాయకులు తెలుసుకోవాలని వినోద్ కుమార్ సూచించారు. ఈనెల 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో కవిత చేపట్టనున్న మహిళా రిజర్వేషన్ల దీక్షకు దేశంలోని మహిళలు సంపూర్ణ మద్దతు పలకాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.



## ధర్మపురిలో
## కోరమీసాలు.. తల నీలాలు...

**కోడె మెక్కులు తీర్చుకున్న భక్తులు**

**(రామ కిష్టయ్య సంగన భట)**

**ధర్మపురి మార్చి 6 (ప్రజా మంటలు):** శివకేశవుల సన్నిధి, భక్తుల పాలిటి పెన్నిధిగా రాష్ట్రంలో పేరెన్నికగన్న హరిహర క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో సోమ వారం భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ (యోగ, ఉగ్రుణ శ్రీ వేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, యోగానంద, మిగతా... 2లో




## సిసోడియాకు 20 వరకు
# జుడిషియల్ రిమాండ్

- ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీతో తీహార్ జైలుకు తరలింపు

**న్యూఢిల్లీ,మార్చి6 (ప్రజామంటలు):** ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో అరెస్టయిన ఆప్ నాయకుడు, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు మార్చి 20 వరకు జుడిషియల్ రిమాండ్ విధిస్తూ ప్రత్యేక కోర్టు మిగతా... 2లో

## ప్రజానాడి






## మహిళలకు ప్రభుత్వం కానుక

- మహిళల ఖాతాల్లో రూ.750 కోట్లు జమ
- ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

**సంగారెడ్డి,మార్చి 6(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 100 మహిళా ఆసుపత్రిలను ప్రారంభం చేస్తామన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం తీసుకురాబోతున్నామన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా పరీక్షలు, మందులు ఇవ్వబోతున్నామన్నారు. మిగతా... 2లో

## వైఎస్ పేరెత్తే అర్హత రేవంత్‌కు లేదు

**ట్విట్టర్ వేదికగా మండిపడ్డ షర్మిల**



**హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు):** పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వైఎస్ఆర్ పాలన తీసుకొస్తానంటూ రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం అన్నారు. చంద్రబాబు ఆదేశాలతో ఆనాడు వైఎస్‌ను ఆజన్మ శత్రువు అన్నది రేవంత్ రెడ్డి మిగతా... 2లో




## రేవంత్ పాదయాత్రకు అదనపు భద్రత

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,మార్చి 6(ప్రజామంటలు): పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రకు అదనపు భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. తన యాత్ర సందర్భంగా అదనపు సెక్యూరిటీ కల్పిం చాలని రేవంత్ రెడ్డి కోర్టును కోరారు. అయితే రేవంత్ యాత్ర చుట్టు 69 మంది భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెప్పింది. అయితే అది కేవలం యాత్ర, బందోబస్తు, ట్రాఫిక్ కోసమే ఇస్తున్నారని రేవంత్ తరపు న్యాయ వాది వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్..అదనపు భద్రత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే నైట్ హాల్ట్‌లోనూ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం రేవంత్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొనసాగుతోంది.

## త్రిపుర సిఎంగా మరోమారు సాహా

మొదటి పేజీ తరువాయి..

ఉండనుంది. కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా మార్చి 8న జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొననున్నారు. ఇటీవల ముగిసిన రాష్ట్ర ఎన్నికలలో, 60 మంది సభ్యుల అసెంబ్లీలో బిజెపి 32 స్థానాలను గెలుచుకుంది. బీజేపీ మిత్రపక్షమైన ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) ఒక స్థానాన్ని గెలుచుకుంది. ఆదివాసీలకు చెందిన తిప్రా మోత పార్టీ తొలిరోజు 42 స్థానాల్లో పోటీ చేసి 13 స్థానాలు సాధించి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. సీపీఎం 11 స్థానాల్లో గెలుపొందగా, కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం సాధించింది. 2016లో కాంగ్రెస్ ను వదిలి బీజేపీలో చేరిన మాణిక్ సాహాను త్రిపుర ఎన్నికలకు 10 నెలల ముందు సీఎంగా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అంతకు ముందు బిప్లబ్ కుమార్ దేబ్ సీఎంగా ఉన్నారు.

## తెలంగాణలో మార్పు కోసం ప్రవీణ్ పోరాటం

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని పార్టీలు తమతమ ప్రయత్నాల్లో మునిగి పోయాయి. మళ్లీ అగ్రవర్ణాలకే అధికారం దక్కితే బహుజనులకు తీరని నష్టం కలుగుతుంది. అందుకే వారిలో చైతన్యం కలిగించేందుకు ప్రయత్నం చేపట్టారు. బహుజనుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ అగ్రవర్ణాల అధికారిక సొత్తుగా మారిందని ఆయన పార్టీలో చేరిననాటి నుంచీ ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేరిందే లేదు. అందుకే సబ్బండ వర్ణాలు పాలనలో మార్పు కోరుకుంటున్నాయి. అందుకే ఈసారి రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు చాలా కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో ఒక చారిత్రక కార్యక్రమంగా బహుజన రాజ్యాధికార యాత్రతో ప్రవీణ్ ముందుకు వస్తున్నారు. రాష్ట్రంలో బాహుజనులను ఏకం చేసి, జనాభా ప్రాతిపదికన ప్రజలకు రావాల్సిన వాటా దక్కించు కోవాల్సిందేనని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలను ప్రవీణ్ ప్రత్యక్షంగా కలుసుకుంటూ పోతున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటించి ప్రజల కష్టాలను తెలుసుకుంటున్నారు. బహుజన రాజ్యంలో ప్రతి సమస్యను తీరుస్తామని హామీ ఇస్తున్నారు. సామాజిక చైతన్యంతో బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రవీణ్ కుమార్ నమ్ముతున్నారు. కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అదే తమకు కలిసి వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. అయితే మున్ముందు బహుజన రాజ్య స్థాపన చేయడానికి అడుగేస్తున్న ప్రవీణ్ కుమార్ ఏ మేరకు ప్రజలను కదిలిస్తారో చూడాలి. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర రాజకీయాలపై బలమైన ముద్రను వేయాలని సామాన్యులు కూడా భావిస్తున్నారు.

## దేశ ప్రతిష్టను దిగజార్చింది బిజెపియే: రాహుల్

మొదటి పేజీ తరువాయి..

జరిగిందని ఆయన చెప్పారని అన్నారు. తానెప్పుడూ దేశం పరువు తీయలేదని, తన మాటలను బిజెపి వక్రీకరించిందని మండిపడ్డారు. వక్రీకరించినా పర్వాలేదు.. కానీ విదేశాలకు వెళ్లినప్పుడు భారత్ పరువు తీసే వ్యక్తి ప్రధాని అనేది మాత్రం వాస్తవమని, ఆ మాటలతో ఆయన భారతీయులను అవమానించారని రాహుల్ అన్నారు. ఃగా, రాహుల్ గాంధీ సోమవారం బ్రిటన్ పార్లమెంటులో ప్రసంగించనున్నారు. పదిరోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా రాహుల్ నేడు బ్రిటన్ పార్లమెంటులోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లోని గ్రాండ్ కమిటీ రూమ్‌లో ప్రసంగించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## సిసోడియాకు 20 వరకు జుడిషియల్ రిమాండ్

మొదటి పేజీ తరువాయి..

సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఏడు రోజుల సిబిఐ కస్టడీ ముగియడంతో సిసోడియాను సిబిఐ అధికారులు సోమవారం ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఎదుట హాజరుపరచగా ఆయనకు 14 రోజుల జుడిషియల్ కస్టడీ విధించారు. ప్రస్తుతం రద్దయిన 2021-2022 సంవత్సరానికి సంబంధించిన లిక్కర్ పాలసీ రూపకల్పనలో, అమలులో అవినీతి జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి సిసోడియాను సిబిఐ గత వారం అరెస్టు చేసింది. 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ఆయనను తీహార్ జైలు కు తరలించారు. జైలులో ఆయనకు 'భగవద్గీత' ను కోర్టు అనుమతించింది. 'మెడిటేషన్ సెల్'కు అనుమతించాలని కూడా కోర్టును సిసోడియా కోరారు. సిసోడియా సీబీఐ కస్టడీ సోమవారంనాడు ముగుస్తుండటంతో ఆయనను రౌస్ ఎవెన్యూ కోర్టు ముందు మధ్యాహ్నం హాజరుపరిచారు. ఆయన కస్టడీ పొడిగింపును సీబీఐ కోరకపోవడంతో ఈనెల 20వ తేదీ వరకూ ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగిస్తూ ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఆదేశాలిచ్చారు. వైద్య పరీక్షల్లో వైద్యులు సూచించిన మందులతో పాటు, కళ్లజోడు, డైరీ, ఒక పెన్ను, భగవద్గీత ప్రతిని సిసిడోయా తనతో తీసుకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. తనను మెడిటేషన్ సెల్‌లో ఉంచాలంటూ సిసోడియా చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. ఇప్పటికే తన అరెస్టును వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 28న సిసోడియా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే తొలుత హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే ఆయన బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణను మార్చి 10న చేపడతామని కోర్టు తెలిపింది. మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మార్చి 10న సీబీఐ సమాధానం ఇవ్వనుంది.

## పోలీస్ శాఖతోపాటు అన్ని శాఖల్లో 33 శాతం రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి..

శాఖల్లో తెలంగాణ ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుంది అని కవిత గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ రాంలీల మైదానంలో నిర్వహించిన అంతర్జాతీయ






మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు దేశంలో ఎక్కడా లేని విధంగా 54 లక్షల మందికి రూ. 18 వేల కోట్లను స్వాలంబన కింద అందిస్తున్నాం అని తెలిపారు. వడ్డీ లేని రుణాలు.. అభయహస్తం త్వరలోనే విడుదల చేస్తామన్నారు. వీఏవోలకు యూనిఫామ్‌లు ఇచ్చేలా కృషి చేస్తాం అన్నారు. ఇన్నాళ్లు ఇంటికి పరిమితమైన ఆడబిడ్డలు ఇప్పుడు ఉద్యోగం కోసం బయటకు వస్తున్నారు అని కవిత తెలిపారు. ఉద్యోగం కోసం బయటకు వచ్చే ఆడబిడ్డలకు భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఆడబిడ్డలను ఉన్నత చదువుల కోసం పక్క ఊరుకు పంపించాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఉండేద న్నారు. కానీ రూ. 8000 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లలకు టాయిలెట్లు నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఇల్లు అదెకు దొరకకుండా ఇబ్బందులు పడుతున్న దళిత బిడ్డల కోసం ఎస్సీ డిగ్రీ కాలేజీలు, హాస్టళ్లను ఏర్పాటు చేశామన్నారు.మానకొండూరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశంసలు కురిపించారు.మానకొండూరు ఆడబిడ్డల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో రసమయి బాలకిషన్ 60 వేల ఓట్ల మెజారిటీతో మరోసారి గెలుస్తారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం తన పాటతో అలుపెరుగని పోరాటం చేసిన ఘనత రసమయిది అని ప్రశంసించారు.

గాయకుడు పాలకుడైతే అభివృద్ధి ఎలా ఉంటుందో మానకొండూరు నియోజకవర్గాన్ని చూస్తే అర్థమవుతుంది అని కవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళలకు ప్రభుత్వం కానుక

మొదటి పేజీ తరువాయి..

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని అందరూ మహిళలు వినియోగించు కోవాలన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన రూ.750 కోట్లు విడుదల అవుతాయన్నారు.



ఈ నెల 8న మహిళల ఖాతాల్లో రూ.750 కోట్లు జమవుతాయన్నారు. సంగారెడ్డి పట్టణంలో జిల్లా సమాఖ్య దుకాణ సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టీఎస్ ఐఎండీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చేనేత సహకార సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్ పాల్గొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా పేదల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఇస్తున్నారన్నారు.

మహిళల పౌష్టికాహారం కోసం ఆరోగ్యలక్ష్మి, అమ్మ ఒడి వాహనాలు, కేసీఆర్ కిట్ తీసుకువచ్చామన్నారు. సంగారెడ్డి జిల్లాలో 83శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అవుతున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం మెరుగైందన్నారు. ఏప్రిల్ నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. న్యూట్రిషన్ కిట్ తల్లికి అవసరమైన పౌష్టికాహారం ఉంటుందన్నారు. తెలంగాణలో 6లక్షల గర్భిణులు ఏడాదికి రెండుసార్లు న్యూట్రిషన్ కిట్ ఇస్తామన్నారు. మాతా శిశు మరణాలను తగ్గించేనీదుకు న్యూట్రిషన్ కిట్ తెస్తున్నామన్నారు. మహిళల కోసం ఇంటింటికీ నల్లా పెట్టి తాగునీరు ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 46 మహిళా రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టి నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు. దశల వారీగా రానున్న రోజుల్లో గ్రామ సమాఖ్య భవనాలు నిర్మిస్తామన్నారు. సెర్ప్, వీవోఏ ఉద్యోగులకు వేతన సవరణ చేసి జీతాలు పెరిగి వస్తాయన్నారు. ప్రభుత్వపరంగా మూడు ఐవీఎఫ్ ఇం ఫటాలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల కోసం ఎంతో కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను దీవించాలన్నారు.

## కులమతాలకతీతంగా.. గురుకుల విద్య

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే తలమానికంగా నిలుస్తాయన్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకూ పథకాలతో పేద ప్రజలు లబ్దిపొందుతున్నారన్నారు. రాజన్న సిరిసిల్ల




జిల్లాలో గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, జేఎన్టీయూ కళాశాల సహా అనేక కళాశాలలు తెచ్చి విద్యాభివృద్ధి కి కృషి చేశామన్నారు. ఓవర్సీస్ విద్యా నిధి కింద విదేశాల్లో 7వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని తెలిపారు. పథకాలు లబ్ది పొందేందుకు కుల, మత, రాజకీయ, వర్గ భేదాలేమీ లేవన్నారు. అర్హులైతే చాలు పక్కాగా వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. బాధ్యతాయుత ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు కాకుండా తాము ఏం చేశారో.. చేస్తారో చెప్పి ప్రజల మనసు గెలుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు ముస్లిం షాదీఖానాకు టెంట్ సామగ్రి సమకూర్చుకునేందుకు రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.టౌన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు అతికం రఘువీర్, కోశాధికారి కాయితి మహేందర్, సహా కార్యదర్శి రాపెల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులు అల్లే రమేశ్, నాయిని బాబు, దాసరి




శిరీష, జాన దయానంద్, అన్సార్ అలీ, జక్కని రాజా రమేశ్‌తో మంత్రి ప్రమాణం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మంత్రిని శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. సిరిసిల్ల పట్టణంలో ఐడీఓసీ సమీపంలోని రగుడు కూడలి అభివృద్ధికి రూ.7 70కోట్లతో బై పాస్ కూడలి అభివృద్ధి, సుందరీకరణ, బైపాస్ రోడ్డు సెంట్రల్ లైటింగ్‌కు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ యూసుఫ్, ఆర్డీఓ టీ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో కోరమీసాలు.. తల నీలాలు...

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్ర లక్ష్మీనారసింహ, వేంకటేశ్వర స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ర ష్ట్రం నలు మూలల నుండే కాక, రాష్ట్రేతర సుదూర ప్రాంతాలనుండి ఏతెంచిన భక్తులు గోదా వరి స్నానాదులు ముగించుకుని రాత్రి క్షేత్రంలోనే నిద్రించారు. అలాగే దర్శనాలకై సోమ వారం ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకలో ఎత్తుకుని, మూటా ముల్లే నెత్తిన ఉంచుకుని జా నపద బాణీలలో పాటలు పాడుకుంటూ పరిసరాలను మైమరచి, తరతరాల వారసత్వ ఆచార నేపథ్యంలో క్షేత్రానికి అరుదెంచి, పవిత్ర గో దా వరినదిలో మంగళ స్నానాలను ఆచరించి దైవ దర్శనా లకై బారులు తీరి వివిధ ఆలయా లముందు వేచియున్నారు. అనంతరం ప్రత్యేక పూజాదులలో పాల్గని స్వామికి పట్టెనా మాలు, కోరమీసాల సమర్పణ, కోడె మ్మెక్కు ఆదిగా మెక్కులు చెల్లించు కున్నారు. తల నీలాలు సమర్పించుకున్నారు. దేవస్థాన పౌరోహితులు వామనాచా ర్యులు, వేదపండితులు రమేశ శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, వివిధ ఆర్చకుల ఆధ్వర్యంలో దేవసానం ఈ ఓ, ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక ఆర్చనలు గావించారు. ముఖ్యంగా ప్రధానాలయ హెూమశాలయందు వాసుదేవ వాచనం, అగ్ని ప్రతిష్ఠ, ద్వాదశాక్షర మంత్రహవనం, గర్భాదాన, పుంసవన, సీమంత, జాతకరణ, నామకరణ, అన్న ప్రాసన, కాలో పయన, ప్రాజాపత్య హవనములు, వైష్ణవ సిద్ధికై వైష్ణత్వ హెూమములు, సమిధల హెూమం, సప్తా వరణ హెూమాలు, పంచసూక హవనాలు, శాంతి హెూ మాలను నిర్వహించగా భక్తులు తన్మయత్వంతో భాగస్వాములైనా రు. మధ్యాహ్నం దేవాలయాలలో ఆళ్వారులకు బలి ప్రదానం, అష్టదిక్పాలకులకు బలి ప్రదానం, రాగ తాళ యుక్తంగా నిర్వహించారు. పట్టణ పుర వీధుల గుండా అందంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం సుదర్శన, విశ్వక్సేన యాగం, సర్వదేవతా ఆవాహ నయా గం, గరు డహెూమం, వ్యాహఅతి హెూమాలు,సర్వదేవతా ఆవాహన యాగం, గరుడ హెూమం, వ్యాహఅతి హెూమాలు, బలి ప్రదాన హారతి, మంత్రపుష్పాది భగవత్సేవా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆశేష భక్త జనం ఈ కార్యక్రమాలను తనివితీరా వీక్షించి తరించారు. క్షేత్రానికి ఏతెంచిన వేలాది మంది భక్తులు దేవస్తానం పక్షాన స్థానిక బ్రాహ్మణ సంఘం భవన సముదాయంలో నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. భక్తులు, స్థానికులు అన్నదానానికై బియ్యం, పప్పు, నూనెలు, నగదును అందజేశారు. దేవస్థాన అభివఅద్ధి కమిటీ బాధ్యులు, విద్యార్థులు భక్తులకు వడ్డనలు చేశారు.

ఉచిత అన్న దానికి విశేష స్పందన బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజైన సోమవారం సుదూర ప్రాంతాల నుండి క్షేత్రానికి వాహనాలు, బస్సుల ద్వారా వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రుచికరమైన వంటలను తిని ఆకలి తీర్చుకుని సంతోషంతో తిరిగి వెళ్ళారు.



## కొండగట్టును దర్శించుకున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి..

మోసం చేశారన్నారు. 600 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయాన్ని భక్తులకు ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. 800 ఎకరాల అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, కాపాడాలని కోరారు. గతంలో బస్సు ప్రమాదం జరిగి..70 మంది చనిపోయారన్న ఆయన.. బాధిత కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం ప్రభుత్వం ఇప్పటికీ చేయలేదని మండిపడ్డారు. తూతూ మంత్రంగా ఆర్థిక సాయం చేశారని, ప్రమాదం జరిగిన చోట ఒక గోడ మాత్రం కట్టి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రేవంత్ ఆరోపిం చారు. తక్షణం రూ.500 కోట్లు విడుదల చేసి అభివృద్ధి మొదలు పెట్టాలని కోరారు. కొండగట్టు అభివృద్ధి చేస్తాడనే నమ్మకం తమకు లేదన్న ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.




## రాష్ట్రంలో బడ్జెట్ పాఠశాల అభ్యున్నతే ట్రస్మా ధ్యేయం

హైదరాబాద్ మార్చ్ 06 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల అభ్యున్నటికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్ల వేళలా కఅషిచేయడమే ట్రస్మా లక్ష్యంఅని, పోటీ ప్రపంచంలో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, కార్పొరేట్ సవాళ్లను ఎదుర్కొం టామని రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన విద్యా విధానానికి తగ్గట్టుగా, ముందుగానే పాఠ శాలలను సిద్ధం చేసి, గ్రామీణ, పెద పిల్లలకు కూడా మంచి నాణ్య మైన విద్యను అందించడానికి నిరంతరం కఅషిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాదుల మధుసూదన్, కోశాధికారి రమణారావు, వ్యవవస్థాపక అధ్య క్షులు వీరన్న, నారాయణ రెడ్డి, ఈ ప్రసాద్ రావు, కొమురయ్య, సతీష్, జయసింహ గౌడ్, ఎస్.సత్యనారాయణ, కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉమా మహేశ్వరరావులతో పాటు అన్నీ జిల్లాల ప్రతినిధులు పాల్గన్నారు.

## భారతీయ సంప్రదాయం రమణీయం

(మొదటి పేజీ తరువాయి)

రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజ సిద్దమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం సూచించారు. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ, తెలంగాణలోని దళిత బహుజన, సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని సీఎం తెలిపారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## వైఎస్ పేరెత్తే అర్హత రేవంత్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)


కాదా.. అని ప్రశ్నించారు. వైఎస్ గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని వైఎస్ షర్మిల అన్నారు.'పులి తోలు కప్పుకున్నంత మాత్రానా నక్క పులి కాదు. అద్దెకు తెచ్చుకున్న ఉద్దెర లీడర్ రేవంత్ రెడ్డి. కారులో తిరుగుతూ ఆట విడుపులా పాదయాత్ర చేస్తూ పాదయాత్ర అనే పదాన్ని అపహాస్యం చేస్తున్నాడు' అంటూ ఆరోపించారు. నాలు నమ్మడం లేదని, మహానేత పేరును వాడకుంటున్న రేవంత్ కు జాఖీ అభిమానులే బుద్ధి చెప్తారని వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా హెచ్చరించారు. జాఖీ సంక్షేమ పాలన కోసం పుట్టిన ఏకైక పార్టీ జాఖీ తెలంగాణ పార్టీ మాత్రమే అని చెప్పారు. మహానేత ఆశయ సాధన కోసం 3800 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసింది వైఎస్ బిడ్డ మాత్రమే అని పేర్కొన్నారు.

## ఆశా వర్కర్లకు తెలంగాణలోనే అత్యధిక జీతాలు

### మంత్రి కేటీఆర్ వెల్లడి

సిరిసిల్ల,మార్చి6(ప్రజామంటలు): ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగణెళినని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కంటే ఎక్కువగా వేతనాలు అందిస్తున్నామని అన్నారు. ఆశా వర్కర్లను ప్రభుత్వం కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్లా జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్.. తంగళ్ల పల్లి మండలం జిలెల్లలో నూతనంగా నిర్మించిన ప్లలె దవాఖానను ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతుం దన్నారు. ప్లలె దవాఖాన, బస్తీ దవాఖాన, హెల్త్ ప్రొ÷ల్, ఉచిత డయాగ్న సిస్ సేవలు, కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలు అమలవుతు న్నాయని వెల్లడించారు. అంతకుముందు జిల్లెల్ల ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్, సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌ను తిలకించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారు రూపొందించిన ప్రాజెక్టులను గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత సిరిసిల్ల పట్టణంలో నిర్మించిన షాదీఖానను ప్రారంభించారు.

## లీడ్ స్కూల్స్ టాప్ - 50లో ములుకనూర్ ఎస్.ఆర్.కే.




**భీమదేవరపల్లి మార్చి 06 (ప్రజామంటలు):** మండలంలోని ములుకనూర్ ఎస్.ఆర్.కే. స్కూల్ లీడ్ స్కూల్స్ తెలంగాణ టాప్ – 50 లో 32 వ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సోమవారం పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నేషనల్ కరిక్యులం లీడ్ దేశవ్యాప్తంగా 20 కి పైగా రాష్ట్రాలలో అమలులో ఉందని తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో టాప్ -50 లో ఎస్.ఆర్.కే. నిలువడంతో తమపై మరింత భాధ్యత పెరిగిందని అన్నారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. టాప్ – 50 స్కూల్స్ లో నిలవడంలో ప్రముఖపాత్ర వహించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**గుంతకల్లు మార్చి 06 (ప్రజామంటలు):** పట్టణంలోని పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల శాసనమండలి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గుంతకల్లు పట్టణం పాత



గుంతకల్ లోని అంకాలమ్మ వీధి మరియు చుట్టు పక్కల పరిసరం నందు ఉద్యోగస్తులైన ఓటర్లను కలిసి బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్య ఓటు వేయవలసిందిగా కోరుతూ అభ్యర్థి తరపున ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమిరామాంజనేయులు బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ మహిళా మో ర్ఛ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం రవిబాబు బజరంగ్ దళ్ నాయకుడు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసంలో 9, 10 తేదీలలో తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించే ప్రపంచ



తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల పోస్టర్ ను సోమవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, యువజన అద్యక్షులు చిలుమోజు సాయి కిరణ్, కార్యదర్శి కొట్టే శ్రీలత, గుడికందుల కృష్ణ , పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహ చారి, కొక్కొండ జగదీశ్వరి, జోగు సుదర్శన్, అంకాల సోమయ్య, రంగరాజు ప్రసాద్, దిగోజు లక్ష్మి, తాల్లపల్లి శ్రీవాణి కవులు కళాకారులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ముగిసిన బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

**చిగురుమామిడి మార్చి 06 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద శ్రీ వీరబ్రహ్మం గారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గత రెండు రోజులుగా జరిగింది ఈ కార్యక్రమానికి కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగ





సుధాకర్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాసరెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి కట్న కానుకలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కేశవపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్యనారాయణ, సీనియర్ కళాకారులు చందబోయిన పరుశరాములు, అన్నడి మల్లికార్జున్ రెడ్డి, అందె స్వామి, గట్టు మొగిలి, సత్తయ్య, కిషన్, సుధాకర్, రమేష్, వెంకటాద్రి, రాజు, తిరుపతి, సంపత్, శ్రీనివాస్, మల్లయ్య, రాజయ్య, శంకర్, కొమురయ్య, పోచయ్య, సదానందం, బాలయ్య రాములు రవి సమ్మయ్య వెంకటేశ్వర్లు సదాచారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో మహిళలు

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, ఆత్మ విశ్వాసం, చైతన్యంతో స్త్రీ లు ముందడుగు వేయాలని పలువురు మహిళలు అభిప్రాయపడ్డారు. అభినందన సోషల్ సర్వీసు సొసైటీ జనగామ అధ్వర్యంలో సోమవారం పెంబర్తిలో జరిగిన స్త్రీ శక్తి పురస్కారాలు 2023 ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు మాట్లాడారు. మహాత్మ జ్యోతిబా సావిత్రిబాయి పూలే గురుకుల విద్యాలయం, ప్రిన్సిపల్ ఎం. అనిత అధ్యక్షత వహించారు. కవయిత్రి కొట్టె శ్రీలత వ్యాఖ్యానం తో కొనసాగిన కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ నారీ లోకం పురుషాధిక్యత సమాజంలో చొరవతో సమాజ సంక్షేమం కోసం సమిదలౌతున్నారని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలు అరికట్టడానికి మనో ధైర్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ కందాళ శోభారాణి స్మారక అవార్డు జి. కళావతి, ప్రముఖ రచయిత్రి బైరి ఇందిర స్మారక అవార్డు కోక్కొండ జగదీశ్వరికి అందుకున్నారు. భద్రతారంగం నుండి జనగామ పిఎస్, కానిస్టేబుల్ ఎస్. రాజకుమారి, క్రీడా రంగం కొదిరిపాక సంగీత మాధురి, విద్యా రంగం దడిగే మహేశ్వరి, కళా రంగం తాళ్లపల్లి శ్రీవాణి, ప్రజా సేవ జక్కుల అనిత, మహిళా సేవా సంఘాలు పల్లెర్ల లలిత, ఎస్.హెచ్.జి. బేతి వాణి, స్త్రీ శక్తి పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ మెజిషియన్ ఆనంద్ మ్యాజిక్ షో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అభినందన సోషల్ సర్వీసు సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, జి.వై. గిరి ఫౌండేషన్, చైర్మన్ జి. కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదికగా వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, శ్రీశ్రీ కళావేదిక



అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షులు చిలుమోజు సాయి కిరణ్, దిగోజు శ్రీలక్ష్మీ, కవులు రంగరాజు ప్రసాద్, అంకాల సోమయ్య, జొగు సుదర్శన్ పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్ర వార్షికోత్సవం

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** "బహుజన రాజ్యాధికార యాత్ర వార్షికోత్సవం" సందర్భంగా జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం, రఘునాథ్ పల్లి మండలం కేంద్రంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... బహుజన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నడయాడిన ఈ నేలపైన డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికార యాత్ర మొదలు పెట్టి నేటికి సరిగ్గా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. మోసాలతో, దాడులతో అలసిపోయిన ఈ బహుజన సమాజాన్ని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్పూర్తితో డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తట్టి లేపడానికి నిశ్చయించుకుని ఈ సంవత్సర కాలంలో 2600 కిలో మీటర్లు, 195 రోజులు,1360 గ్రామాలు పర్యటించి ప్రతీ గుడిసెకు, ప్రతీ గుండెకు చేరుకోవడం జరిగిందని వివరించారు. మెమెంతో మాకంత అంటూ బహుజ నులంతా నినదిస్తున్నారని , రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం ఉధృతమై అగ్రవర్ణ పార్టీలను తరిమికొట్టి బహుజనులే రాజ్యాన్ని పాలించ బోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం సమ్మన్న, ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీడీ



యాకుబ్ , స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ట్రెజరర్ తాళ్లపల్లి చంద్రయ్య, రఘునాథ్ పల్లి నాయకులు షాగా అరుణ్, గంధమల్ల క్రాంతి కుమార్, చిల్పూర్ మండల అధ్యక్షులు తొందూరు భరత్, లింగాల ఘన్పూర్ మండల ఉపాధ్యక్షులు) జనగామ జిల్లా కన్వీనర్ మాదారపు విజయ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వారి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను చేసుకోగా అట్టి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్న వారికి తమ పరిధిలో ఉన్న మార్గాల ద్వారా వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి సరియైన గైడెన్స్ ఇచ్చి పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సోమవారం లింగాల గణపురం మండలం, వడిచెర్ల గ్రామానికి, చెందిన గండి స్వరూప, నిరుపేద దళిత మహిళ ను దళిత బంధు పథకం ద్వారా పాడి గేదెలు రుణము ఇప్పించాలని కోరారు. పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన దేశగాని సోమయ్య, తన ప్రమేయం లేకుండా పట్టా మార్పిడి జరిగిందని అట్టి మార్పిడిని రద్దుచేసి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. పాలకుర్తి మండలం బొమ్మర గ్రామానికి చెందిన రోడ్డ వెంకటస్వామి, తన భూమి పొరపాటున వేరే వ్యక్తిపై పట్టా అయిందని తన పేరు మీద మార్పిడి చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. జనగామ కు చెందిన వి. మమత తన సాగుభూమి గౌరవ హైకోర్టు లో కేసులో ఉందని మినహాయింపు ఇప్పించగలరని కోరారు. ఇలా రెండు పడకల గదులకు రెవెన్యూ



పరమైన అంశాలపై అధిక దరఖాస్తులు వచ్చాయని అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి (43) కాగా ఇతర డిపార్ట్మెంట్లు మొత్తము కలిపి (66) దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు సిహెచ్ మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్ల బిజెపి నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్

**మెట్ పల్లి మార్చి 06 (ప్రజామంటలు):** బిజెపి బూత్ స్వశక్తికరణ్ అభియాన్ మరియు భారత రాష్ట్రపతి ప్రసంగ కార్యక్రమాల కోరుట్ల నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అధ్యక్షతన మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఇంఛార్జ్ శేఖర్‌జీ పాల్గొని మాట్లాడుతూ.... కార్యక్రమాల అంశాపై దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసి బిజెపి ప్రభుత్వం ఏర్పరచే దిశగా ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, ఐటీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మిట్టపెల్లి సాయికుమార్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్, జేఎన్ సునిత వెంకట్, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ తుకారాం గౌడ్, బిజెపి కోరుట్ల మండల ఇంచార్జ్ యాదగిరి బాబు, ఆయా మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్, సరి నర్సయ్య,



తిరుమల వాసు, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, పీసు రాజేందర్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్‌లో ముందస్తు హెూలీ వేడుకలు

**హుజూరాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో సోమవారం ముందస్తు హెూలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు వివిధ రకాల కలర్స్ తో హెూలీ వేడుకలను జరుపుకున్నారు. హెూలీ పాటలపై, డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ.... పిల్లలు సహజ రంగులతో కూడిన హెూలీ జరుపుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రంగులు పూసుకున్న తర్వాత బావులు, కెనాల్ లో స్నానం చేయరాదని కోరారు. దీనికంటే ముందర పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడైన అనిల్ కుమార్ ఉభయ రాష్ట్రాలలో వైకల్యంతో ఉండి వివిధ రంగాలలో విశేషంగా రాణించిన వారికి ఇచ్చే నంది సేవ పురస్కారానికి ఎన్నికైనందుకు ఆదివారం రోజున విజయవాడలో లయన్స్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బహుమతి అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని తెలుగు ఉపాధ్యాయుడైన అనిల్ కుమార్ ని పాఠశాల యాజమాన్యం




శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు హెూలీ వేడుకలు

**రాయికల్ మార్చి 06 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పిల్లలు కేరింతలతో,



ఆటపాటలతో, డ్యాన్సులతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలె శేఖర్ హెూలీ యొక్క విశిష్టతని తెలుపుతూ హెూలీ ప్రేమ మరియు సోదర భావాన్ని వ్యాప్తి చేస్తుందని, దేశంలో సామరస్యాన్ని, ఆనందాన్ని తెస్తుందని మరియు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, జీవితం నుండి అన్ని రకాల ప్రతికూలతలను తొలగిస్తుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ శేఖర్, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కల నుండి రక్షణ చర్యలకై సీనియర్ సిటిజన్స్ డిమాండ్

**కాగజ్ నగర్ మార్చి 06 (ప్రజామంటలు):** కాగజ్ నగర్ టౌన్ లో కుక్కలు స్వైర్య విహారం చేస్తూ వృద్దులు పిల్లలు, ప్రజలను



గాయపరుస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, వెంటనే తగు రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నారాయణ, ఎల్లాగౌడ్, దేవయ్య, రమణయ్య, వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఎక్సామ్స్ పై వడుప్సా ఆధ్వర్యంలో ఓరియెంటెషన్

**హన్మకొండ మార్చి 06 ( ప్రజామంటలు) :** జిల్లాలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్వరలో జరగనున్న పరీక్షల సన్నద్ధత పై, విష్ణుప్రియ గార్డెన్స్‌లో వడుప్సా హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో ఓరియెంటెషన్ ప్రోగ్రాం మాదాల సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ.అబ్దుల్ హై మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడి




లేని విధంగా మంచి మార్కులు సంపాదించాలంటే, ఆందోళన చెంద వద్దని తెలిపారు. మాదాల సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ హ్యాండ్ రైటింగ్ నీట్ గా అర్థం అయ్యేలా జవాబు లను రాయ లన్నారు. ప్రతీ సబ్జెక్టు ప్రణాళిక బద్ధంగా ప్లాన్ చేసుకొని చదవాలని, టైమ్ బౌండు ప్రకారం సరియైన సమాధా నాలను అర్థం అయ్యేలా వ్రాయాలని సూచించారు. ఈ ఓరియెంటెషన్ ప్రోగ్రాం కి సుమారు రెండు వేల మంది వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య సలహాదారు యన్.రమేష్ రావు, నారాయణ రెడ్డి తమ తమ సూచనలు మార్గదర్శనంచేశారు. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ వి.జ్ఞానేశ్వర్, కోశాధికారి వి.ముక్తేశ్వర, ఇతర కార్యవర్గ సభ్యులు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, రాజేష్, సంపత్ పాల్గొన్నారు.

## కొయ్యడ నాని జన్మదినం

### అనాథ పిల్లలకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** కొయ్యడ నాని పుట్టినరోజు సందర్భంగా పల్ల యూత్ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ రవి అధ్వర్యంలో జనగామ జిల్లా చిల్పూర్ కేజీబీవీ పాఠశాలలోని అనాథ పిల్లలకు



పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొయ్యడ రవి మాట్లాడుతూ అట్టహాసంగా బందుమిత్రుల సమక్షంలో జరుపు కునే జన్మదినాల కన్న అనాథల మధ్యలో జరపడం ఆనందంగా ఉందని అన్నారు. పల్ల యూత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, ప్రిన్సిపల్ ప్రశాంతి, పి.టి. హైమావతి, టీచర్లు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్ల యూత్ సభ్యులు కొండ ప్రవీణ్, ఎర్రవెల్లి బాబు, ఆసర్ల సుభాష్, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



# ఎండమావిలా విపక్షాల ఐక్యత



జాతీయ రాజకీయాల్లో అస్పష్టత తొలగడం లేదు. వివిధ అంశాలతో పాటు, బిజెపి పాలనపైనా విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు ఐక్యత చాటటడం లేదు. ఎవరి ప్రయోజనాలు వారివి అన్నట్టుగా సాగుతున్నారు. బిజెపి కూడా ఇవేమీ పట్టించుకోకుండా విపక్షాలను అణగదొక్కడం..ఒక్కో రాష్ట్రాన్ని కబళించడం అన్న పద్దతిలో రాజకీయ పావులు కదుపుతోంది. తెలంగాణలో కూడా అవసరాన్ని బట్టి పొత్తులు ఉంటాయని రాయపూర్‌లో జరిగిన ప్లీనరీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం గమనార్హం. తెలంగాణలో బీజేపీని నిలువరిం చడమే ప్రధాన లక్ష్యంగా కూడా కాంగ్రెస్ పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ రాజకీయాలలో చోటు చేసుకొనే పరిణామాల ప్రభావం తెలంగాణ రాజకీయాలపై కూడా పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ ఎటువంటి వ్యూహాన్ని ఎంచు కుంటుందన్నదే చర్చనీయాంశంగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ముస్లింల ఓట్లు చీల్చడం ద్వారా తన విజయావకాశాలను మెరుగుపరచుకోవడానికి మజ్లిస్ పార్టీని బీజేపీ ప్రయోగిస్తోందనే విమర్శలున్నాయి. అదే నిజమైతే తెలంగాణలో కూడా బీఆర్ఎస్ విజయావకా శాలను దెబ్బతీయడం కోసం మజ్లిస్ పార్టీతో అత్యధిక స్థానాలకు పోటీ చేయించగలరా అన్న ప్రచారం కూడా ఉంది. మొత్తంగా విపక్షాల్లో మాత్రం ఐక్యత అన్నది ఎండమావిలా మారింది. ప్రధాన పాత్ర పోషించాల్సిన కాంగ్రెస్ విపక్షాల ఐక్యతకు ఒక్క అడుగు కూడా వేయడంలేదు. వామపక్షాలు కూడా దిష్టిబొమ్మల్లా తయారయ్యాయి. దీంతో విపక్ష ప్రాంతీయ పార్టీలను కూడగట్టడంలో ఈ రెండు పార్టీలు అచేనతంగా ఉన్నాయి. ఇటీవల త్రిపుర, నాగాలాండ్‌లో మళ్లీ అధికారం దక్కించు కోవడం గమనించాం. అలాగే కాంగ్రెస్ కూడా తామే ప్రత్యమ్నాయం అని, భావసారూప్య పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతంలోనే ప్రకటించారు. అయితే మరో ఏడాదిలో ఎన్నికలు రాబోతున్న తరుణంలో విపక్షాల్లో మాత్రం ఎలాంటి చలనం కానరావడం లేదు. మరోవైపు త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ ఫలితాల తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి విజయాలు చారిత్రాత్మక మైనట్టు ప్రాచరం సాగిస్తున్నారు. ఇందుకు ప్రధాని మోడీ వ్యక్తిగత ప్రతిభ కారణమైనట్టు, ఆయన పథకాలతో అభివృద్ధి సంక్షేమం మెరుగయ్యాయని సంతోషించినందుకే ప్రజలు గెలిపించి నట్టు పెద్ద ఎత్తున ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఫలితాలతో బిజెపి బలం తిరుగులేని విధంగా రుజువైందనే ప్రచారం చేశారు. త్రిపురలో వామపక్షాలు, అలాగే కాంగ్రెస్ పార్టీ దెబ్బతినడం కీలక పరిణామంగా చూడాలి. ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లోనూ వాటితోపాటు జరిగిన ఉప ఎన్నికలలోనూ బిజెపి సాధించిన ఫలితాలేమిటి, పరిమితులేమిటి అన్నది లోతుగా అధ్యయనం చేయాల్సి వుంది. బిజెపి నేతలు అంతగా జబ్బలు చరుచుకోవలసిన అద్భుత ఫలితాలేమీ కాదు. అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, త్రిపురల్లో బిజెపి అధికారానికి రావడం, మేఘాలయ, మణిపూర్‌లలో మిత్రపక్షాల సాయంతో పాగా వేయడం గొప్ప పరిణామాలుగా ప్రచారం చేసుకుంటు న్నారు. దేశంలో ఇవికూడా రాష్ట్రాలుగా ఉన్నాయి కనుక బిజెపి చేసుకునే ప్రచారంలో తప్పు లేదు. గతంలోనూ కేంద్రంలో అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ ఈ తరహా రాజకీయాలను నడిపింది. ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లోనూ ఒక్క త్రిపురలో మాత్రమే బిజెపి తానుగా ఆధిక్యత సాధించింది. గిరిజన ప్రాంతా లలో ఎన్నికల ముందే పుట్టుకొచ్చిన త్రిప్రి మోతె పార్టీ ఓట్ల చీలికలోనూ సీట్ల చీలికలోనూ పెద్ద ప్రభావమే చూపింది. కాంగ్రెస్‌తో పరస్పర పోటీ నివారణ చేసుకున్న ప్పటికీ వామపక్షాల ఓట్ల శాతం పెరగకపోగా గతసారి కన్నా పదిహేను శాతం వరకూ తగ్గినట్టు కనిపిస్తుంది. బిజెపిని వ్యతిరేకించేది తానేనన్నట్టు గొప్పలు పోయే తృణమూల్ కాంగ్రెస్ కూడా అన్నిచోట్ల పోటీ పెట్టి ఓట్ల చీలికకు కారణమైంది.

వీటన్నిటినీ ఉపయోగించుకున్న బిజెపి నేతలు ఇప్పుడు మాత్రం మహిళలు యువత తమకు బాగా ఓటేశారని చెప్పుకుంటున్నారు. ఏమైనా రాజకీయంగా బిజెపికి కలిసివచ్చింది. సిపిఎం, ఇతర వామపక్ష కార్యకర్తలు ఎంతగా కృషి చేసినా త్రిపురలో మళ్లీ పూర్వ వైభవాన్ని తెచ్చుకోలేక పోయారు. త్రిప్రి మోతె రానున్న రోజులలో ఎలాటి సమస్యలు, సవాళ్లు సృష్టించేది బిజెపి అవకాశవాదం ఏ పరిణామాలకు కారణమయ్యేది చూడాల్సిందే. ఇకపోతే చిన్న రాష్ట్రమైనా బిజెపి ప్రచారం పెద్దగా ఉంటోంది. దీనిని ఎదుర్కోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ప్రత్యామ్నాయ రాజకీయాలను సష్టించడంలో విఫలం అవుతున్నారు. కాంగ్రెస్ తన రాజకీయాలను కూడా బలోపేతం చేసకోలేక పోతున్నది. భావసారూప్య పార్టీలను పిలిచి మాట్లాడడం లేదు. ఇకపోతే ప్రత్యామ్నాయం చూపుతామని బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేసుకున్న కెసిఆర్ కూడా పెద్దగా జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపేలా ముందుకు కదలడం లేదు. ఆయన విన్యాసాలు అన్నీ కూడా తెలంగాణకే పరిమితం అవుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చేరువ అయ్యేందుకు కేసీఆర్ దారులను తెరిచే ఉంచారన్న ప్రచారం ఉంది. అయితే కెసిఆర్ ప్రయత్నాలను ఇతర పార్టీలు బలంగా సమర్థించడం లేదు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ నెల ఒకటవ తేదీన చెన్నైలో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసి కొంతమంది ప్రముఖులను ఆహ్వానించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ లేకుండా జాతీయ స్థాయిలో బీజేపీకి ప్రత్యామ్నాయం నిర్మించడం అసాధ్యం అని తేల్చిపారేశారు. అదే సమయంలో తన జన్మదిన వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన ఆహ్వానించలేదు. బీఆర్ఎస్‌ను ఏర్పాటుచేసి బీజేపీతో ఢీకొంటున్నప్పటికీ స్టాలిన్ వంటి వారు కేసీఆర్‌ను నమ్మడం లేదని ఈ ఘటన ఆధారంగా అంచనా వేయవచ్చు. కేసీఆర్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడిని కూడా స్టాలిన్ ఆహ్వానించలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రధాన నాయకులను ఆయన నమ్మడం లేదా అన్న చర్చ సాగుతోంది. బీజేపీని వ్యతిరేకించే విషయంలో కేసీఆర్ ఎన్ని చెబుతున్నా ఆయనను నమ్మలేమని ఆయా పార్టీలు భావిస్తున్నాయా అన్నది కూడా తెలియడం లేదు. కాంగ్రెస్ విషయంలో కేసీఆర్‌కు స్పష్టత లేకపోవడంతో అడుగులు పడడడం లేదు. అయినా జాతీయ అంశాలలో కేసీఆర్ సందర్భాన్ని బట్టి కాంగ్రెస్‌తో గొంతు కలుపుతున్నారు. అయితే కెసిఆర్ ఒంటరిగా ప్రత్యామ్నాయన్ని నిర్మించడం సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఆప్‌ను దెబ్బతీస్తున్నట్లుగానే, తెలంగానలో కెసిఆర్‌ను దెబ్బతీసే వ్యూహాలను బిజెపి అమలు చేస్తోంది. ఈ క్రమంలో వీరి ఐక్యత ఇప్పట్లో సాధ్యం కాదని కనిపిస్తోంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## గురువుగారి ఆజ్ఞ

రాజాపురం అనే గ్రామంలో సాంబయ్య, శంకరయ్య అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. ఒకసారి సాంబయ్య ఆ వీధిలో నడుస్తుండగా సోమయ్య ఏడుపు అతనికి వినబడింది. సాంబయ్య ఆ సోమయ్య వద్దకు వెళ్లి "ఎందుకు ఏడుస్తున్నావు ?" అని ప్రశ్నించాడు.

వెంటనే సోమయ్య తన బంగారు ఉంగరం ఆ బావిలో పడిపోయిందని చెప్పాడు. అప్పుడు సాంబయ్య " నీవేం బాధపడకు! నా వద్ద ఒక మహిమగల వస్తువు ఉంది. అది నీటిలోని ఎంత చిన్న వస్తువునైనా పైకి



తెస్తుంది. ఇప్పుడే నీటిలో పడిపోయిన నీ ఉంగరాన్ని తీస్తాను ఉండు " అంటూ తన జేబులో నుండి ఒక చిన్న వస్తువును బయటకు తీశాడు. తర్వాత దానిని బావిలో పడవేశాడు.

వెంటనే ఆ వస్తువు ఉంగరాన్ని పసిగట్టి నీటి పైకి తెచ్చింది. ఆ తర్వాత అతడు ఒక తాడు బక్కెన సహాయంతో ఆ వస్తువుతో పాటు ఆ ఉంగరాన్ని కూడా పైకి తీసి సోమయ్యకు అప్పగించాడు. సోమయ్య ఎంతో సంతోషించాడు.

సాంబయ్య వద్ద ఉన్న అద్భుత వస్తువు గురించి, అతడు తనకు చేసిన ఉపకారం గురించి అందరితో అతడు ఆ విషయం చెప్పాడు. మరొకసారి సాంబయ్య సోదరుడు శంకరయ్య దారిలో నడుస్తుండగా ఒక లేగదూడ పొరపాటుగా ఒక బావిలో పడిపోయింది. ఆ దూడ యజమాని అది చూసి బిగ్గరగా కేకలు వేయసాగాడు. ఆ లేగదూడ కూడా బావిలో అరవసాగింది.

అది చూసిన శంకరయ్య ఆయనను, ఊరడించి తన దగ్గర ఒక అద్భుత వస్తువు ఉందని చెప్పాడు. అది నీటిని తాకినంతనే చాలా పెద్దగా మారుతుందని అన్నాడు. అంతేకాదు. అది నీటిలో పడిన ఎంత పెద్ద ప్రాణినైనా కాపాడుతుందని చెప్పాడు. అప్పుడు ఆ దూడ యజమాని " అయ్యా!దయచేసి నా లేగదూడను కాపాడండి "అని శంకరయ్యను బ్రతిమాలాడు.

శంకరయ్య వెంటనే ఆ వస్తువును ఆ బావిలో పడవేశాడు .ఆ నీటిని తాకినంతనే ఆ వస్తువు పెద్దగా మారింది.

నీటిలో మునకలు వేస్తున్న ఆ లేగ దూడ ఆ వస్తువుపైన తన రెండు కాళ్లను వేసి వ్రేలాడింది. తర్వాత నెమ్మదిగా దానిని పైకి ఎక్కింది. అయినా దాని బరువుకు ఆ వస్తువు మునగలేదు.

ఇంతలో ఇరుగుపొరుగువారు వచ్చి ఆ దూడను సురక్షితంగా పైకి తీశారు. ఆ దూడతో పాటు శంకరయ్య వస్తువు కూడా పైకి వచ్చింది. అది నీటిపైనుండి తీయగానే మళ్ళీ చిన్న వస్తువుగానే మారిపోయింది. శంకరయ్య దాన్ని తన జేబులో పెట్టుకున్నాడు. ఆ లేగదూడను కాపాడిన శంకరయ్యను అందరూ అభినందించారు.

అప్పుడు గ్రామస్తులు కొందరు శంకరయ్యతో "ఇటువంటి వస్తువులు మీ అన్నదమ్ముల వద్దకు ఎలా వచ్చాయి? మీరే తయారు చేశారా! " అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.అప్పుడు శంకరయ్య " లేదండీ . మా గురువు గారు ఇచ్చారు " అని అన్నాడు.

అప్పుడే సాంబయ్య కూడా అక్కడికి వచ్చాడు. వారు అతని వస్తువు గురించి కూడా అడిగారు. అప్పుడు అతడు కూడా శంకరయ్య చెప్పినట్లే చెప్పాడు.

అప్పుడు గ్రామస్తులు " రేపు మన గ్రామంలో పొరపాటున ఎవరైనా మనుషులు కూడా బావిలో పడితే వారిని మీ వస్తువులు తీస్తాయా! చెప్పండి "అని అన్నారు.

"తీస్తాయండీ. ఇవి కేవలం జంతువులు, వస్తువుల్నే కాదు. మనుషుల్ని కూడా ఈ వస్తువులు కాపాడుతాయి"బీఅని అన్నారు సోదరులు. "మా వద్ద కూడా ఇలాంటి వస్తువులను ఉండనీయండీ. మీరు ఎక్కడికైనా వెళ్లినపుడు మేము దాన్ని ఉపయోగించుకోవచ్చు కదా!" అని అన్నారు గ్రామ ప్రజలు.

అప్పుడు శంకరయ్య, సాంబయ్యలు" వీటిని మేము మా గురువు గారి ఆజ్ఞ ప్రకారం మీకు ఇవ్వరాదు ఇవి మాకు మా గురువుగారు ఇచ్చిన వస్తువులు. అతడు చనిపోతూ మాకు ఈ వస్తువులను ఇచ్చి వీటిని దుర్వినియోగం చేయరాదని, ఇవి లోకోపకారం కొరకే ఉపయోగించమని చెప్పారు. అతడు మా చేతులకు ఏదో ద్రవాన్ని పూసి మేము బ్రతికి ఉన్నంతవరకు దీని ప్రభావం ఉంటుందని చెప్పారు. మాకు ఆ ద్రవం ఏమిటో తెలియదని అన్నారు.

ఈ వస్తువులు ఇతరులకు పనిచేయవు. వీటిని దొంగతనం చేసినా ఇవి ఎవరికి అక్కరకు రావు. మేము మా గురువు గారి ఆజ్ఞ మేరకు ఈ పనులు చేస్తున్నాము, తప్ప మా స్వార్థానికి వీటిని ఉపయోగించడం లేదు. మేము ఎవరి వద్దా నయా పైసా కూడా తీసుకోవడం లేదని అన్నారు.

ఇంకా, ఇతరుల వద్ద డబ్బును తీసుకున్నా ఈ వస్తువులు పనిచేయవు. గురువు గారు మాకు ఇవి ఎలా తయారైనాయో కూడా చెప్పలేదు. అంతేకాదు. ఆ ద్రవం గురించి కూడా మాకు తెలియదు. సాంబయ్య వస్తువును నేనూ, నా వస్తువును సాంబయ్య ఉపయోగించినా అవి పని చేయవు. ఇప్పుడు అర్థమైందా? మేమెందుకు వీటిని మీకు ఇవ్వమని అంటున్నామో! ఇది మా గురువుగారి గొప్పతనం తప్ప, మాది కాదు" అని అన్నారు.

వారి మాటలకు గ్రామస్తులు ఎంతో సంతోషించి ఆ గురువుగారిని మిక్కిలి కీర్తించారు. వారు తమ గ్రామ ప్రజలనే కాకుండా పొరుగు గ్రామాల ప్రజలను కూడా ఆ వస్తువులతో కాపాడి గురువు గారి ఆజ్ఞను పాటించారు.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

### పుస్తకాలే ఆయన ప్రాణం..పుస్తకాలయాలే ఆయన లోకం...

# దేశంలోనే తొలి గ్రంథాలయ సంఘ స్థాపకులు అయ్యంకి

### మార్చి 7... గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్య వర్ధంతి

పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం. కొంతమంది మాత్రమే తమ జీవితంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోతారు . అలాంటి వాటిలో...అయ్యంకి వెంకట రమణయ్య



ముఖ్యులు. గ్రంథాలయోద్యమం అనగానే గుర్తుకు వచ్చే పేరు ఆయనదే. "పుస్తకాలే ప్రాణంగా...పుస్తకాలయాలే లోకం"గా జీవించిన వ్యక్తి. గ్రంథాలయోద్యమ పితా మహుడుగా, జీవితాంతం గ్రంథాలయాల అభివఅద్ధి కోసం, అద్వితీయంగా, అనన్యంగా, అహర్నిశలూ, బహుముఖ సేవలందించిన గొప్ప వ్యక్తి అయ్యంకి.

అయ్యంకి వెంకట రమణయ్య (1890–1979) గ్రంథాలయోద్యమ కారుడు, ఆయుర్వేదం, ప్రకఅతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించారు. అయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కఅషి సల్పి గ్రంథాలయ పితా మహుడుగా పేరు గాంచారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అనపర్తి నియోజక వర్గంలోని బిక్కవోలు మండంలో గల కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు. అయన తల్లిదండ్రులు వెంకటరత్నం, మంగమాంబ. తండ్రి వెంకతరత్నం గారు నీటిపారుదల శాఖలో ఉద్యోగి.

1907లోప్రముఖ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి లో భారత స్వాతంత్ర్య సమరంలో యువకులు పాల్గనాలని ఇచ్చిన ఉత్తేజ పూరితమైన ఉపన్యాసాలు విని, చదువుకు స్వస్తి చెప్పి దేశ సేవకు జీవితాన్ని అంకితం చెయ్యటానికి 'రక్షాబంధనం ' కట్టుకొన్నారు. దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు.

1910లో బందరులో "ఆంధ్ర సాహిత్య పత్రిక"ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్య వంతం చేశారు. 1914లో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభలను విజయ వాడలో నిర్వహించారు. 1919, నవంబరు–14న, చెన్నైలో తొలి "అఖిల భారత పౌర గ్రంథాలయం" ను స్థాపించి, మొదటి మహా సభను నిర్వహించారు. అలాగే 'గ్రంథాలయ సర్వస్వం' (త్రైమాసిక), 'ఇండియన్ లైబ్రరీ జర్నల్', 'కొరడా', 'ప్రకఅతి', 'ది ఇండియన్ నేచురోపతి',' 'సహకారం', 'దివ్యజ్ఞాన దీపిక' వంటి పత్రికలను కూడా నడిపారు. 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ స్థాపనకు తోడ్పడ్డాడు. 1914లో విజయ వాడలో ఆంధ్రదేశ గ్రంథ భాండాగార, ప్రతినిధుల గ్రంథాలయ మహా సభలు జరిపి భారత దేశంలో తొలిసారిగా గ్రంథాలయ సంఘాన్ని, 1915లో సంఘ పక్షాన గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించడానికి తోడ్పడ్డారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించి, 1924లో ఆ సంఘ పక్షాన ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే ఆంగ్ల పత్రికను ప్రారంభించారు.

1934–1948 మధ్యకాలంలో గ్రంథాలయ యాత్రలను అపూర్వమైన స్థాయిలో పశ్చిమ గోదావరి, కఅష్ణా, గుంటూరు జిల్లాలలో కార్యదర్శులు నిర్వహించారు. వీరి మూలంగా వందల సంఖ్యలో కొత్త గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. మూసి వేసినవి పునరుద్ధరించ బడ్డాయి. 1920, 1934లలో గ్రంథాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామం పర్యటించారు. అయ్యంకి వెంకట రమణయ్య, దేశంలో పూర్తిస్థాయిలో గ్రంథాలయాలను నెలకొల్పిన వ్యక్తిగా పేరు గడించారు.

ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్రపరిషత్తు, కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రికామండలి అనే గ్రంథమాలలను స్థాపించి అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. గ్రంథాలయోద్యమంలో ఆయన సేవలను గుర్తించి, ఆయన సప్తతి మహోత్సవ సందర్భంగా, గుడివాడలో 'సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య' బిరుదుతో సత్కరించారు.

1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించిన రోజును భారత గ్రంథాలయ సంస్థ గుర్తించి నేషనల్ లైబ్రరీ డే (జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం)"గా దేశమంతటా 1968 నుంచి ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ1968 నుండి, "జరుపుకొను చున్నారు. ఆయన అనేక గ్రంథాలయ యాత్రలను నిర్వహించి, "ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం" అని చాటి చెప్పారు.

భారత ప్రభుత్వం ఆయన గ్రంథాలయ సేవలకు స్పందించి 1972 లో 'పద్మశ్రీ'తో .గౌరవించింది. గ్రంథాలయ పితామహ, గ్రంథాల యోద్ధారక, గ్రంథాలయ విశారద, సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపనాచార్య, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు. 1977లో ప్రొఫెసర్ కౌలా అంతర్జాతీయ స్వర్ణపతకం పొందారు.

ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి అయన పేరుతో స్వర్ణ పతకం ఇస్తున్నది. 1979లో అయ్యంకి లైబ్రరీ కమిటీ ఏర్పడి ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తోంది. ఆయన తండ్రి వెంకట రత్నం అయ్యంకిలో శ్రీ గంగా పర్వత.వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. వెంకట రమణయ్య 1979, మార్చి 7న మరణించారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# ఉక్కు ఉద్యమంతో కళ్లు తెరవని బిజెపి

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గత కొంతకాలంగా చేస్తున్న ప్రజాందోళన ...ప్రభుత్వాలకు ముఖ్యంగా బిజెపి పాలకుల్లో చలనం తీసుకుని రావడం లేదు. ఇటీవల పెట్టుబడుల సదస్సు జరిగినా సిఎం జగన్ ఎక్కడా విశాఖ ఉక్కు గురించి ప్రస్తావించలేదు. గంగవరం పోర్టు, విశాఖ ఉక్కు విశాఖకు తలమానికంగా ఉండగా వాటిని ప్రైవేట్ రంగం




ఎగురేసుకుపోతున్నాయి. కాంగ్రెస్ పాలకులు అనుసరిం చిన ప్రైవేటీకరణ విధానాలను మరింత వేగాంగా,నిస్సిగ్గుగా అమలు చేయడం ద్వారా బిజెపి తన ముసుగును తీసేసింది. బిజెపి ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్న ముద్రను దూరం చేసుకుంది. పక్కా కార్పోరేట్ వ్యక్తుల కాళ్ల దగ్గర సాగిలపడిన పార్టీగా మార్చివేయడంలో మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఎపిలో జరుగుతున్న ఉక్కు పరిరక్షణ ఉద్యమం బిజెపి నేతలకు కనువిప్పు కావాలి. ప్రజల్లో ఉన్న ఆందోళనలను పట్టించుకోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తించడం లేదు. విశాఖ నుంచే ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి నాంది కానుంది. గతంలో ప్రైవేటీకరణతో ఏం సాధించారో ప్రభుత్వాలు లెక్కలు చెప్పాలి. గతంలో అనేక సంస్థలను ప్రైవేటీకరిస్తే వచ్చిన లాభాలు...ఎంత మేరకు ఉపయోగ పడ్డాయి..ఎంతమందికి అదనంగా ఉపాధి కల్పించారు. జాతీయ ప్రయోజనాలకు ఏమేర లాభం కలిగిందో కేంద్రం ప్రజలకు వివరణ ఇచ్చుకోవాలి. వ్యాపారం సర్కారు పనికాదని ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన నిజంగా పలాయనవాదంలా ఉంది. ప్రైవేటీకరణతోనే పురోభివృద్ధి అనుకుంటే అందులో ప్రజల పాత్ర ఎంతో తేలాలి. ప్రభుత్వం నిర్వహణలో సంస్థలు ఉన్నప్పుడే సామాన్యులకు లబ్ది చేకూరుతుంది. వారికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కుతాయి. ప్రైవేటీకరణ చేస్తూ పోతే ఈ వర్గాలు మరింతగా అథఃపాతాళానికి తొక్కబడతారు. ప్రైవేటీకరణ మంత్రం పఠిస్తున్న ప్రధాని మోడీ ఇది తమ విధానమని ఇప్పుడు జరగబోతున్న రాష్ట్రాల్లో అధికారికంగా ప్రకటించాలి. ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న సంస్థలను అధికారం ఉందికదా అని ఇష్టం వచ్చినట్లుగా తెగనమ్మడం సరికాదు. ఇది ఓ రకంగా పాలనా వైఫల్యంగా చూడాలి. విశాఖ ఉక్కు తమ స్వంత సొత్తు అయినట్టు తెగనమ్మేసే ముందు స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకోవాలి. నిజానికి విశాఖ ఉక్కు ప్రజల ఉద్యమంతో ఏర్పడ్డది. ఇప్పుడు అదే ప్రజలు దానిని రక్షించు కునేందుకు వీధుల్లో పడ్డారు. ప్రజల ఆందోళనలు పరిగణనలోకి తీసుకోకుంటా పాలకులకు ప్రజలు గుణపాఠం చెబుతారని గుర్తుంచుకోవాలి. గతంలో కాంగ్రెస్ వెనకన ఉండి చక్రం తిప్పిన కార్పోరేట్ శక్తులు ఇప్పుడూ తమ పనులను నెరవేర్చుకుంటున్నారు. విశాఖ ఉక్కు కోసం కేంద్రం పెట్టిన పెట్టుబడి రూ.5000 కోట్లు మాత్రమే. దానికి ప్రతిగా పన్నులని, డివిడెండ్లని రకరకాలుగా విశాఖ ఉక్కు నుండి ప్రభుత్వం రూ.46,000 కోట్లకు పైగా తిరిగి తీసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే విశాఖ ఉక్కు కోసం భూములిచ్చిన ప్రజలకు ఆనాడు ఎకరానికి ఇచ్చినది రూ.20,000 మాత్రమే. ఈ రోజు స్టీలు ప్లాంటు భూముల విలువ రూ. లక్ష కోట్లకు పైగా ఉంటుందని మార్కెట్ అంచనా. మరి రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టిన ప్రభుత్వానికి రూ.46,000 కోట్లు దక్కితే, 22,000 ఎకరాల భూములిచ్చిన ప్రజానీకానికి ఎంత దక్కాలి? వారికి విశాఖ ఉక్కులో ఉన్న హక్కుతో పోల్చితే కేంద్ర ప్రభుత్వానికి ఉన్న హక్కు ఎంత? అన్నది ఆలోచన చేయాలి. అలా చేస్తే విశాఖ ఉక్కు కోసం మోడీ ప్రభుత్వం చేసినదేమి టన్నది ఇక్కడ ముఖ్యం. బిజెపి అధికారం లోకి వచ్చాక విశాఖ ఉక్కులో ఏమైనా పెట్టుబడి పెట్టిందా? అన్నది తేల్చాలి. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించమని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా దానిని అమ్మకానికి పెట్టడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని అర్థం అవుతోంది.

# పంటల కొనుగోలు కేంద్రాలపై అస్పష్టత

ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటిస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలపై చివరి దాక దోబూచులాడుతుండడం అన్నదాతకు శాపమవుతోంది. ఈ సారి కూడా రైతులు వ్యవసాయశాఖ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పంటలను సాగుచేశారు.అన్ని ప్రాజెక్ట్‌ల్లో సాగునీటి నిల్వలు పుష్కలంగా ఉండడం, భూగర్భ జలాల లభ్యత కూడా ఆశించిన మేరకు ఉండడంతో రైతులు యాసంగి పంటలపై పెద్దఎత్తున ఆశలు పెట్టుకొని సాగుకు ఉపక్రమించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వరి కొనుగోలు కేంద్రాలపై స్పష్టమైన విధి విధానాలను, మార్గదర్శకాలను జారీ చేయకపోవడం వరి రైతును తీవ్రనిరాశకు గురిచేస్తోంది. పంట దిగుబడి వచ్చే సమయానికి మరింత గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పంటలను కొనుగోలు చేసే వ్యవహారంపై ప్రభుత్వం కొన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయతలపెట్టింది. ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత కానరావడం లేదు. గతంలో లాగా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండకపోవచ్చని అంటున్నారు. అయితే సిఎం కెసిఆర్ నిర్ణయంపైనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా వారిగా ధాన్యం దిగుబడి, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలపై సమాచారం సేకరించాలని ఆదేశించింది. యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. యాసంగి దిగుబడి అధికంగా వస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్న క్రమంలో కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ ప్రకటనలు అయోమయానికి గురి చేశాయి.

ధాన్యం కొనుగోళ్ల కోసం ఎదురుచూపు జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో ఈ సారి వరిపంటను రైతులు సాగుచేశారు. భారీ పంటల దిగుబడి లక్ష్యాన్ని నిర్ధారించారు. అయితే వరిపంట ఆశాజనకంగా కనిపిస్తుండడంతో రైతులు



ఈ సారి తమ కరువు తీరిపోతుందని ఆనందపడుతున్నారు.ఇదిలా ఉండగా ప్రతియేటా నిర్మల్ జిల్లాలో ఖరీఫ్, రబీసీజన్‌లలో ఎక్కువగా రైతులు వరిపంటనే సాగుచేస్తుంటారు. అధికారులు పంట మార్పిడి చేయాలని సూచించినప్పటికీ సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే వారు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఖరీఫ్, రబీసీజన్‌లలో వరి దిగుబడులు పెద్దమొత్తంలో వస్తున్నందున కొనుగోలు పక్రియకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం మద్దతు ధరను ఆశాజనకంగా కొనసాగిస్తున్నందున రైతులు ఈ పంటపైనే ఆసక్తి చూపుతున్నారు. అయితే ఇప్పటి వరకు సర్కారు కొనుగోలు కేంద్రాల విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. మద్దతుధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేకపోవడంతో అన్నదాతలు అయోమయానికి లోనవుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కందులు, శనగపంట కొనుగోళ్ల విషయమై అధికారుల ప్రకటనలు రైతుల్లో ఆశలు నింపుతున్నాయి. అయితే మద్దతు ధర కన్నా ప్రైవేటు వ్యాపారులు చెల్లించే ధర ఎక్కువగా ఉండడంతో రైతులు ఎటువైపు మొగ్గు చూపాలో తేల్చుకోలేని పరిస్థితి ఎదురుకావచ్చంటున్నారు.



## నవీన్ హత్య కేసులో కీలక మలుపు

### ప్రియురాలు నిహారిక రెడ్డి అరెస్ట్

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): అబ్దుల్లాపూర్‌మెట్ నవీన్ హత్య కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. హరిహర ప్రియురాలు నిహారిక రెడ్డి, అతని స్నేహితుడు హసన్ ను పోలీసులు నిందితులుగా చేర్చారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అమ్మాయి కోసమే నవీన్ ను హత్య చేసినట్లుగా హరిహర కస్టడీలో చెప్పడంతో నిహారికపై పోలీసులు కేసు నమోదు చేశారు. నవీన్ హత్య తర్వాత నిహారిక హరిహరకృష్ణకు రూ.1500 ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. నవీన్ కేసులో నిందితుడు హరిహరకృష్ణకు సహకరించడమే కాకుండా హత్య విషయం తెలిసినా దాచి పెట్టినందుకు పోలీసులు ఆ ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఎ 1 నిందితుడిగా హరిహర కృష్ణ, ఎ 2 నిందితుడిగా హసన్, ఎ3 నిందితుడిగా నిహారిక పేర్లను చేర్చారు. హరిక, హసన్ కి వైద్య పరీక్షలు పూర్తి అయ్యాయి. మరికొద్ది సేపటిలో వారిని హయత్ నగర్ కోర్ట్ కు తరలించనున్నారు.

## చిగురుపాటి జయరామ్ హత్య కేసు

### రాకేశ్ రెడ్డిని దోషిగా తేల్చిన కోర్టు

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): ప్రముఖ వ్యాపారవేత్త చిగురుపాటి జయరాం హత్య కేసులో నాంపల్లి కోర్టు తుది తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఏ1 రాకేష్ రెడ్డిని దోషిగా తేల్చింది. ఈ నెల 9న శిక్ష ఖరారు చేయనుంది. మిగిలిన 11 మందిని నిర్దోషులుగా తీర్పునిస్తూ వారిపై కేసు కొట్టేసింది. ఈ కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు ఇటీవల 23 పేజీల చార్జిషీట్ ను దాఖలు చేశారు. మొత్తం 12 మందిని నిందితులుగా చేర్చారు. చిగురుపాటి జయరాం 2019 జనవరి 31 హత్యకు గురయ్యారు. నిందితుడు రాకేశ్ ఈ హత్యను రోడ్డు ప్రమాదంగా నమ్మించేందుకు జయరాం డెడ్ బాడీని విజయవాడ నందిగామ హైవేపై కారులో వదిలేసి వెళ్లిపోయారు. అప్పట్లో ఈ ఘటన సంచలనం రేపింది. ఆర్థిక లావాదేవీల విషయంలో చిగురుపాటి జయరాంను హత్య చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. జయరాం మేనకోడలు శిఖాచౌదరి కూడా ఈ కేసులో ప్రమేయం ఉందని ప్రచారం జరిగింది. ఈ కేసులో రాకేశ్ రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ముగ్గురు పోలీస్ అధికారులను కూడా నిందితులుగా చేర్చారు. రాకేశ్ రెడ్డికి పోలీసులు కూడా సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. నాలుగేళ్ల పాటు జరిగిన ఈ కేసు విచారణలో నాంపల్లి కోర్టు తుది తీర్పునిచ్చింది.

## వెబ్‌సైట్‌లో ఇంటర్ హాల్‌టికెట్లు

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): ఇంటర్ వార్షిక పరీక్షల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లుగా ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. హాల్ టికెట్‌లో ఫోటో, సిగ్నేచర్ సరిగ్గా ఉందో లేదో చూసుకోవాలని సరిచేసుకోవాలని ఇంటర్ బోర్డ్ సూచించింది. హాల్ టికెట్ పై ప్రిన్సిపల్ సంతకం లేకున్నా పరీక్షకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ ఫస్ట్, సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి. హాల్ టికెట్ల కోసం వెబ్‌సైట్‌ను క్లిక్ చేసి చూడాలని తెలిపింది.

## 9న కరీంనగర్‌లో కాంగ్రెస్ సభ

### కోమటిరెడ్డి తీరు సరికాదు

### చెరుకును బెదిరించడంపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌కు ఫోన్ చేసి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



బెదిరించడం సరికాదని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇలాంటి చర్యలకు కోమటిరెడ్డి పాల్పడడం తగదని చెప్పారు. చెరుకు సుధాకర్ ఈ అంశంపై పీసీసీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. తాము కూడా ఈ అంశాన్ని ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్లామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఇలాంటి చర్యల కారణంగా ప్రజల్లో పలచన అవుతామని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ పై ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కేసీఆర్ సర్కార్ పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తమ కష్టాలు తొలగుతాయని ప్రజలు భావిస్తున్నారన్నారు. అందుకే కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈనెల 9న కరీంనగర్‌లో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్న ఆయన.. ఈ సభకు ముఖ్య అతిథిగా ఛత్తీస్‌ఘడ్ సీఎం భూపేష్ భఘేల్ హాజరుకానున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగానే కరీంనగర్‌లో సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మీ ఆతిథ్యం చాలా బాగుంది

### తైవాన్‌ను సందర్శించండి

### కేసీఆర్‌కు ఫ్యాక్స్‌కాన్ సీఈఓ యంగ్‌లియూ లేఖ

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కు ఫ్యాక్స్‌కాన్ సీఈఓ యంగ్‌లియూ లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కొంగరఖలాన్ లో ఫ్యాక్స్‌కాన్ పార్క్ పెడుతున్నట్లు యంగ్‌లియూ ప్రకటించారు. ఈ పార్క్ ఏర్పాటుకు తమ సహకారం కావాలని అన్నారు. అలాగే కేసీఆర్ ను తైవాన్‌కు ఆహ్వానిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. హైదరాబాద్ ఆతిథ్యానికి కృతజ్ఞతలు



తెలియజేశారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా తనకు ఏంతో ప్రాముఖ్యత ఇచ్చారని యంగ్‌లియూ తెలిపారు. కొంగరఖలాన్‌లో ఏర్పాటు చేయబోయే పార్క్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం ఇవ్వబోతుందని.. దీనిపై మంత్రి కేటీఆర్ ముందుగానే హామీ ఇచ్చినట్లు లేఖలో తెలిపారు. రాబోయే రోజుల్లో ఫ్యాక్స్‌కాన్ పార్క్ ద్వారా లక్షకుపైగా ఉద్యోగాలు రాబోతున్నట్లు చెప్పారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తైవాన్‌కు మధ్య మైత్రి సంబంధాలు కొనసాగాలని పేర్కొన్నారు.



# సచివాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం: సి.ఎస్

హైదరాబాద్,మార్చి 6(ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, దీనిలో భాగంగా అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సి.ఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. మహిళలు సమైక్యంగా, సమన్వయంతో ఉంటేనే తమ హక్కుల సాధనకు మార్గం ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

బి.ఆర్.కే.ఆర్ భవన్‌లో సచివాలయ మహిళా అధికారులు, సిబ్బంది నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు



ప్రభుత్వం చేపట్టిందని సి.ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులుగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని, ఆర్థిక శాఖ కార్యదర్శి టికే శ్రీదేవి, ప్రశాంతి , సచివాలయ మహిళా ఉద్యోగ సంఘం నాయకురాలు చిట్టి రాణి, ఎం. మంగమ్మ, ఉమా నాగ లక్ష్మి, పాటు పెద్ద ఎత్తున మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీతిది ముమ్మాటికీ హత్యే

### దీనిపై సమగ్ర విచారణచేయాలి

### డిజిపిని కలిసి కోరిన తండ్రి నరేందర్

హైదరాబాద్, మార్చి6 (ప్రజామంటలు): ముందు నుంచీ చెబుతున్నట్లుగానే ప్రీతిది ఆత్మహత్య కాదు, హత్యేనని మెడికో స్టూడెంట్ ప్రీతి తండ్రి నరేందర్ మరోసారి ఆరోపించారు. తమకు ఎలాంటి టాక్సికాలజీ రిపోర్ట్ రాలేదని వెల్లడించారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపించాలని డీజీపీకి కోరడానికి వచ్చామని నరేందర్ తెలిపారు. నిందితులకు సరైన శిక్ష పడేలా చూడాలని కోరుతున్నామన్న ఆయన.. ఇటీవల మట్టేవాడా పోలీసులు తమ ఇంటికి వచ్చి... ఘటనపై మరో సారి స్టేట్మెంట్ రికార్డ్ చేశారని చెప్పారు. టాక్సికాలజీ కోసం ఫ్రెష్‌గా ఎక్కించిన రక్తం నమూనాలు తీసుకున్నారు కాబట్టి సరైన రిపోర్ట్ రాదని డాక్టర్లు చెప్పారన్నారు.

వరంగల్ ఎంజీఎంలో ఘటన జరిగిన రోజే నమూనాలు తీసుకొని ఉంటే టాక్సీ కాలజీ రిజల్ట్ కరెక్ట్ గా వచ్చేదని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపించాలని డీజీపీకి కోరాడనికి వచ్చామన్నారు. నిందితులకు సరైన శిక్ష పడేలా చూడాలని కోరుతామన్నారు. ఒకవేళ టాక్సికాలజీ వచ్చిన కాజ్ ఆఫ్ డెత్ క్లియర్ తెలియదన్నారు. టాక్సికాలజీ కోసం తీసుకున్న నమూనాలు, అప్పుడే ఎక్కించిన రక్తం నమూనాలు తీసుకున్నారు కాబట్టి సరైన రిపోర్ట్ రాదని డాక్టర్లు చెప్పారన్నారు. వరంగల్ లో ఘటన జరిగిన రోజు ఎంజీఎంలో నమూనాలు తీసుకొని ఉంటే టాక్సికాలజీ రిపోర్ట్ సరైన ఫలితం తేలేదని ప్రీతి తండ్రి నరేందర్ పేర్కొన్నారు. ఇకపోతే ప్రీతి మృతి కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఎంజీఎం ఆస్పత్రిలో ఆమె అపస్మారక స్థితిలో పడి ఉన్నచోట.. మిడాజోలం, పెంటానోల్ అనే మత్తు ఇంజెక్షన్ వయల్స్ పడి ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె శరీరంలో ఆ మందుల అవశేషాలతో పాటు, వేరేవైనా విషాలు ఉన్నాయా తెలుసుకునేందుకు హైదరాబాద్



డాక్టర్లు నమూనాలు సేకరించి టాక్సికాలజీ పరీక్షకు పంపారు. పదిరోజుల తర్వాత.. ఆ నివేదిక ఆదివారం వరంగల్ పోలీసులకు చేరింది. ప్రీతి శరీరం నుంచి సేకరించిన నమూనాల్లో ఎలాంటి రసాయనాలూ కనిపించలేదని ఆ నివేదిక పేర్కొన్నట్టు సమాచారం. దీంతో ప్రీతిది హత్యా? ఆత్మహత్యా? అనే విషయంలో ఎలాంటి నిర్ధారణకూ రాలేని పరిస్థితి. ఆమె తల్లిదండ్రులేమో. తమ కుమార్తె హత్యకు గురైందని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసును పోలీసులు అనుమానాస్పద మృతిగా మార్చే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. మరోవైపు.. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సైఫ్ ఫోన్ కాల్‌డేటాపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# చెరుకును బెదిరించలేదు

### తన వ్యాఖ్యలను కట్ చేసి చూపారు: ఎంపి కోమటిరెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): తాను భావోద్వేగంతో చేసిన వ్యాఖ్యలేనని.. వేరే ఉద్దేశ్యం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.



టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను తన అభిమానులు చంపేస్తారంటూ ఆయన కుమారుడిపై కోమటిరెడ్డి ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడిన ఆడియోపై ఆయన స్పందించారు. 33 ఏళ్ళ రాజకీయ జీవితంలో తానెప్పుడూ ప్రత్యర్థులను కానీ.. మరెవరినీ దూషించలేదన్నారు. శత్రువులను కూడా దగ్గర తీసే తత్వం తనదని వెల్లడించారు. తిట్టాలనుకుంటే రెగ్యులర్ ఫోన్ ఎందుకు చేస్తానని కోమటిరెడ్డి పేర్కొన్నారు. చదువుకున్న వ్యక్తి గా జనరల్ స్థానం అయిన నల్లగొండ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా వెంకట్ నారాయణ గౌడ్‌కు అవకాశం ఇచ్చామని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీ 3 సార్లు జనరల్ అయినప్పటికీ ఆ మూడు సార్లు పట్టుబట్టి బలహీన వర్గాల వారికి దక్కేలా చూశానని వెల్లడించారు. తాను మాట్లాడిన విషయాలు కొన్ని కట్ చేసి.. కొన్ని అంశాలు మాత్రమే లీక్ చేశారన్నారు. రికార్డ్ పెట్టిన విషయం కూడా తనకు తెలుసన్నారు. పార్టీలో జాయిన్ అయిన నాటి నుంచి చెరుకు సుధాకర్ తనను తిడుతున్నాడని పేర్కొన్నారు. ఎందుకు తిడుతున్నారని అడగ్గా.. చెరకు సుధాకర్‌పై పీడీయాక్ట్ పెడితే.. తానే కోట్లాడానన్నారు. తనను తిట్టొద్దని మాత్రమే చెరకు సుధాకర్ కొడుకుకు చెప్పానన్నారు. అన్యదా భావించొద్దని ప్రజలను కోరుతున్నానని కోమటిరెడ్డి తెలిపారు. తనను సస్పెండ్ చేయాలని, దరిద్రులు అనడం వల్లే.. భాధతో మాట్లాడానన్నారు. నకిరేకల్‌లో తనపై పోస్టర్‌లు వేశారని.. ఎవరు వేశారో కూడా తెలుసన్నారు. తన వాళ్ళు చంపెస్తారేమోనని భయంతో మాత్రమే చెప్పానన్నారు. తనపై చేసిన వ్యాఖ్యలను ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే కు,ఇంఛార్జి ఠాక్రే ఫిర్యాదు చేశానన్నారు. తనను తిడితే నకిరేకల్ టికెట్ వస్తుందని అనుకుంటున్నారని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు..

### ఒకే నెలలో 15 కిడ్నీ మార్పిడి సర్జరీలు

### దేశంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరికొత్త చరిత్ర

### ఆరోగ్య శ్రీ కింద పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్సలు

### నిమ్స్ వైద్య బృందానికి మంత్రి హరీశ్‌రావు అభినందన

హైదరాబాద్: హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి జాతీయ రికార్డు సృష్టించింది. ఈ ఏడాది జనవరిలో 15 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించింది. దేశంలో ఒకే నెలలో అత్యధిక కిడ్నీ మార్పిడులు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిగా జాతీయ రికార్డు సాధించింది నిమ్స్. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు నిమ్స్ యూరాలజీ విభాగాన్ని అభినందించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అవయవ మార్పిడి సర్జరీలను ఖర్చుకు వెనుకాడకుండా ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



నిమ్స్ యూరాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రాహుల్ దేవరాజ్ నేతృత్వంలో డాక్టర్ సీహెచ్ రామ్ రెడ్డి, డాక్టర్ ఎస్ విద్యాసాగర్, డాక్టర్ జీ రామచంద్రయ్య, డాక్టర్ జీవీ చరణ్ కుమార్, డాక్టర్ ఎస్ఎస్ఎస్ ధీరజ్‌తో కూడిన బృందం ఈ సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. డాక్టర్ పద్మజ, డాక్టర్ జే నిర్మల నేతృత్వంలోని అనస్థీషియా విభాగం, డాక్టర్ టీ గంగాధర్, డాక్టర్ భూషణ్ రాజ్ నేతృత్వంలోని నెఫ్రాలజీ విభాగం వారికి సహకరించారు. మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా నిమ్స్ తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నిమ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. భారీగా నిధులు కేటాయించారు. దీంతో ఆసుపత్రిలో అత్యాధునిక వసతులు సమకూరాయి. నిమ్స్ ఆస్పత్రి మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా మారింది. ఇక్కడ కిడ్నీతోపాటు కాలేయం(లివర్), గుండె (హార్ట్), ఊపిరితిత్తులు (లంగ్) మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.

అవయవ మార్పిడులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల వరకు కేటాయిస్తూ, పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నది. అంతేకాకుండా రోగులకు జీవితాంతం అవసరమయ్యే మందులను ఉచితంగా అంజేస్తున్నది. ప్రభుత్వ ప్రోత్సాహంతో విజవంతంగా సర్జరీలు చేస్తున్నట్లు డాక్టర్ రాహుల్ దేవరాజ్, యురాలజి విభాగం హెచ్‌వోడీ తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు

### అవార్డులకు వివిధ రంగాల్లో 27 మంది ఎంపిక

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): విభిన్న రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. వివిధ రంగాలకు చెందిన మొత్తం 27 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళీకేరి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. 2023 సంవత్సరానికి గానూ మొత్తం 27 మందికి అవార్డుతోపాటు ప్రతి ఒక్కరికి రూ.లక్ష చొప్పున నగదుపురస్కారాన్ని అందజేయ నున్నారు. వార్డులు పొందిన మహిళలు వీరే..బానోతు జ్యోతి అంగన్‌వాడీ టీచర్, గుండా రాజకుమారి సెంటర్ కోఆర్డినేటర్, భరోసా సెంటర్, అల్ఫి కిండన్‌జెన్ సోషల్ సర్వీస్, మీనాక్షి గాగ్దె ముఖ్రా కే సర్పంచ్, సుజాత దీక్షిత్ థియేటర్,స్వరూప పొట్లపల్లి -జర్నలిజం,డాక్టర్ బండారు సుజాత శేఖర్ -ఫోక్ లిటరేచర్ అరుణ నారదభట్ల లిటరేచర్, డాక్టర్ అమూల్య మల్లన్నగారి హెల్త్, నారా విజయలక్ష్మి(పీహెచ్) పెయింటర్, ఎన్ఐ సిస్టర్స్(వినోద, విజయ, విజయలక్ష్మి) మ్యూజిక్, రుక్మిణి, ఇన్‌స్పెక్టర్ షీ టీమ్స్ భరోసా సెంటర్, అనసూయ, ఐపీఎస్, డీసీపీ -పోలీసు డిపార్ట్‌మెంట్,అన్విత రెడ్డి మౌంటెయినర్, త్రిష గొంగడి స్పోర్ట్స్ (అండర్ -19 క్రికెటర్), డాక్టర్ అనురాధ తడకమళ్ల క్లాసికల్ డ్యాన్స్, దంటు కనకదుర్గ -సోషల్ యాక్టివిస్ట్, డాక్టర్ మాలతి హెల్త్, సూపరింటెండెంట్, ఎంజీఎంహెచ్, పేట్లబుర్జ్, సమంతరెడ్డి - వుమెన్ ఎంటర్‌ప్రెన్యూర్,కర్నె శంకరమ్మ కిన్నెర, ఫోక్, డాక్టర్ గుడూరు మనోజ- ఆద్య కళ, సామళ్ల శ్వేత- కమ్యూనిటీ మొబిలైజేషన్,జి. నందిని సూపర్‌వైజర్, నిజామాబాద్(అ) ప్రాజెక్ట్, రజియా సుల్తానా ఏడబ్ల్యూహెచ్, కౌడిపల్లి, ఐసీడీఎస్ నర్సాపూర్, ఎం. కృష్ణవేణి - ఆశా వర్కర్ ఇందిర ఏఎన్ఎం, డాక్టర్ కే రాణి ప్రసాద్ - లిటరేచర్.

## హోళీ సందర్భంగా వైన్ షాపుల బంద్

హైదరాబాద్,మార్చి6(ప్రజామంటలు): హోళీని పురస్కరించుకుని హైదరాబాద్‌లో మద్యం షాపులు మూతపడ్డాయి. సోమవారం 6వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులను మూసివేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ తెలిపారు. హోళీ పండుగని దృష్టిలో పెట్టుకుని వైన్స్ షాపులను క్లోజ్ చేయించనున్నట్లు వెల్లడించారు. శాంతి భద్రతలకు భంగం





కలుగకుండా.. పండుగ సందర్భంగా షాపులు మూసివేయాలని వైన్స్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మద్యం తాగి బహిరంగ ప్రదేశాల్లో గొడవలను సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోళీ సందర్భంగా ప్రతి ఏడాదీ నగరంలో మద్యం షాపులు ఓపెన్ చేసుకునేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం తెలిసిందే. మద్యం షాపులను మూసివేయాల్సిందిగా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు.

# వాట్సాప్ కొత్త ఫీచర్

### సైలెంట్ అన్ నోన్ కాల్స్

న్యూఢిల్లీ,మార్చి6(ప్రజామంటలు): వినియోగదారుల అవసరాలమేరకు వాట్సాప్ ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్స్ తీసుకొస్తుంటుంది. దాంట్లో భాగంగానే ఇప్పుడు మరొక ఫీచర్ తో ముందుకు వచ్చింది. వాట్సాప్ యూజర్ల ను అన్ నోన్ కాల్స్, స్పామ్ కాల్స్ విసిగిస్తూ ఉంటాయి. ఈ మధ్య సైబర్ దాడులు ఎదుర్కొంటు న్నవాళ్లూ ఉన్నారు. వాటిని ఎదుర్కోలేని చాలామంది మన శ్శాంతిని కోల్పోతున్నారు. అందుకే సైబర్ దాడులను తగ్గించి వినియోగదారుల సెక్యూరిటీకోసం కొత్త అప్ డేట్ తీసుకొస్తోంది. సైలెంట్ అన్ నోన్ కాలర్ పేరుతో కొత్త ఫీచర్ తీసుకురానుంది. దీనివల్ల స్పామ్, స్కామ్ కాల్స్ కు దూరంగా ఉండొచ్చు. సెట్టింగ్స్ లోకి వెళ్లి ఈ ఫీచర్ ని ఎనేబుల్ చేస్తే స్పామ్, స్కామ్ కాల్స్ ఏవీ రావు. వచ్చినా సైలెంట్ లోనే ఉంటాయి. బయటికి రింగ్ కావు. అయితే, ప్రస్తుతం బీటా టెస్టింగ్ స్టేజ్ లో ఉన్న ఈ ఫీచర్ ను త్వరలోనే అభివృద్ధి చేయనున్నారు. మొదట ఆండ్రాయిడ్, తర్వాత ఐఓఎస్ యూజర్లకు అందుబాటులోకి రానుంది.

## నార్సింగి శ్రీచైతన్య కాలేజీ

# గుర్తింపు రద్దు

హైదరాబాద్, మార్చి 6: ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారణమైన నార్సింగి శ్రీచైతన్య కాలేజీపై ఇంటర్‌బోర్డు కఠిన చర్యలు తీసుకొన్నది. ఆ కాలేజీ గుర్తింపును రద్దుచేసింది. వచ్చే విద్యా సంవత్సరంలో ఫస్టియర్ అడ్మిషన్లపై నిషేధం విధించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సమావేశంలో అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. నార్సింగి శ్రీచైతన్య కాలేజీలో ఇంట ర్ ఫస్టియర్ విద్యార్థి ఎన్ సాత్విక్ 6 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొ న్న విషయం తెలిసిందే. దీనిపై సద రు కాలేజీకి ఇంటర్‌బోర్డు నోటీసు జారీచేసింది. విద్యార్థి సాత్విక్ సూ సైడ్ నోట్ ఆధారంగా పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. విచారణ నివేదిక, ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కాలేజీ గుర్తింపును రద్దుచేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

### ఆత్మహత్యల నివారణ చర్యలపై కమిటీ

ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు పటిష్ఠ మార్గదర్శకాలను రూపొందించాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. ఇంటర్‌బోర్డు సెక్రటరీ నవీన్‌మిట్టల్ నేతృత్వంలో కమిటీ వేయాలని నిర్ణయం తీసుకొన్నది. ఈ కమిటీలో కాలేజీ యాజమాన్యాల నుంచి ఏడుగురు, ముగ్గురు ఇంటర్‌బోర్డు అధికారులు సభ్యులుగా ఉంటారు. కార్పొరేట్ కాలేజీలకు చెందిన ప్రతినిధులు సైతం ఈ కమిటీలో ఉంటారని అధికార వర్గాలు తెలిపాయి. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్ సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో కాలేజీల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. కాలేజీలను లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్ మీద వదిలేసి ఏదైనా జరిగిన తర్వాత యజమాన్యాలు తమకేం సంబంధం లేదంటే కుదరదని, క్రిమినల్ కేసులు ఉంటాయని హెచ్చరించారు.






జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా జనగామ జిల్లా జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన ఎలకంటి రాజు నియమితులయ్యారు. జాతీయ చైర్మన్ డా.మహ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు జారీ

## బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులుగా సీపతి రమేష్ పటేల్

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** ఆదివారం హైదరాబాద్ లో బీసీ నాయకుల సమావేశం ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జగిత్యాల జిల్లా



బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులుగా బీర్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన శ్రీ సీపతి రమేష్ పటేల్ ను నియమించడం జరిగిందని, 06-03-2023 నుండి అమల్లోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఆదర్శ మహిళ అవార్డు అందుకున్న అర్చన ఆచార్య

**హైదరాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** 2023 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మగువ టీవీ వారు డాక్టర్ కంజర్ల అర్చన ఆచార్య ను




ఆదర్శ మహిళగా గుర్తించి 2023 "మగువా" టీవీ వారు అవార్డు అందజేశారు. అర్చన ఆచార్య విద్యావేత్తగా సైకాలజిస్ట్ గా సామాజిక సేవ తత్పరురాలుగా చేస్తున్న సేవల తోపాటు,వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులకు మానసికంగా స్థితప్రజ్ఞులుగా ఉండడానికి కావలసిన సూచనలను పలు ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందిస్తున్న నేపథ్యాన్ని దృష్టి యందు ఉంచుకొని ఆదర్శ మహిళ అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కంజర్ల అర్చన ఆచార్యకు అవార్డు వచ్చిన సందర్భంగా జగిత్యాల బ్రాహ్మణ సేవా సంఘ సభాపతి, పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

## అదాని కంపెనీలపై దాడులు లేవా?

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** దేశంలో రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రం అమలు చేయాలని బీజేపీ లక్ష్యమని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే లక్ష్యంతో బిజెపికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించేందుకే సిపిఎం రాష్ట్ర



వ్యాప్తంగా జనచైతన్య యాత్రలను నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రజలు ఈ యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ పిలుపునిచ్చారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బోడ నరేందర్, బి. చందు నాయక్, చిట్యాల సోమన్న, ఎండి. షబానా, మునిగేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతుల పెళ్ళిళ్ళకు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆర్థిక చేయూత

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** పేద అమ్మాయిలు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేకపోవడం వలన వారి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు అశోక్ కుమార్ - సరస్వతి, ఎన్నాకుల సంతోష్ - సౌజన్య మరియు ఇతర భక్తుల సహకారంతో రూపాయలు 33,000 తో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు, 25 కేజీ బియ్యం తదితర వస్తు సామాగ్రిని ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, కోటగిరి మహేందర్, ఎర్రోజుల రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ, వీణ, సరిత, లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్వల్ప విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

- ఆత్మహత్యలు చేసుకొని సమాజ భవిష్యత్తును అంధకారంలో పడేస్తున్నారు
- ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య

**హన్మకొండ 06 మార్చి (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో నిర్వహించిన సామాజిక శాస్త్రాలు, కళాశాల ఐ క్యు ఏసి "లక్ష్యాల నిర్దేశం- విద్యార్థుల బాధ్యత" అనే అంశంపై నిర్వహించిన






కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో యువత 40 శాతం కలిగి ఉందని దేశంలో యువత తన లక్ష్యసాధన కోసం పనిచేయాలని ఎంచుకున్న మార్గాన్ని పూర్తి స్థాయిలో అనుసరించే విధంగా ముందుకు పోవాలని, విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకోవద్దని పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆలోచించకపోవడం వల్లనే తల్లిదండ్రులకు తీర్చ లేని కడుపుకోత మిగులుస్తున్నారని విద్యార్థులు యువతీ యువకులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచిం చారు. సమాజంలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకొని.. సమాజ వర్తమాన భవిష్యత్తును అంధకారంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ మారిన కాల పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు యువతీ యువకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పెదదారులు పడుతున్నారని, ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం అధ్యక్షుడు డా. శ్రీధర్ కుమార్, డా. శేషు, డా. వీరస్వామి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం జనగామ వాకథాన్ - 2023 ర్యాలీ

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** మహిళల రక్షణపై ప్రభుత్వ బాధ్యతతో పాటు పౌర సమాజం పూర్తిస్థాయిలో బాధ్యతగా మెలగాల్సిన ఆవశ్యకత ఉందని మహిళల రక్షణ కోసం జనగామ వాకథాన్ - 2023 ర్యాలీలో జేఏసీ చైర్మన్ భైరవభట్ల చక్రధారి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా సోమవారం జనగామ పట్టణంలో భారీ మహిళ ర్యాలీ కొనసాగింది. నెహ్రూ పార్కు వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీలో అంబేద్కర్ చౌరస్తా వరకు వందల మంది మహిళలు విద్యార్థినిలు ఆర్పీలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రతినిధులు, వందల సంఖ్యలో పాల్గొన్నారు. జాక్ చైర్మన్ ఐదవపట్ల చక్రధారి మాట్లాడుతూ మహిళల రక్షణలో పోలీస్ వ్యవస్థ ప్రాసిక్యూషన్ వ్యవస్థ పౌర సమాజం రాజకీయ పార్టీల నాయకులు బాధ్యతతో మెదిలి మన సోదరీమణులకు సెక్యూరిటీని



కల్పించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా వాటి అమలులో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రాసిక్యూషన్ డిపార్ట్మెంట్ అలాగే పోలీస్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ముందుకు వెళ్లగలిగితే దర్యాప్తులో వేగవంతం చేసి నిందితులను శిక్షపడేలా చూడాలన్నారు. సంస్కరణ ఇంటి నుండి ప్రారంభం కావాలని పుట్టిన బిడ్డకు కొడుకు అమ్మాయిల పట్ల స్త్రీల పట్ల గౌరవభావం పెంపొందేట్లుగా కుటుంబాలు కృషి చేయాలన్నారు. కాలేజీలో బస్టాప్ లో టీచింగ్ చేస్తున్న దుర్మార్గులను కట్టడి చేయడంలో పోలీస్ షీ టీంలు కాస్త వెనకబడి ఉన్నాయని వారి పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని చక్రధారి సూచించారు. కంప్లైంట్ చేసిన స్త్రీ వివరాలు వెంటనే మీడియాకు ఇవ్వకుండా పోలీసులు రహస్య విచారణ జరిపి నిందితుడిలోకి ఎక్కించాలని చట్టం చాలా స్పష్టంగా చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.పి. చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలపై దాడి చేస్తే తక్షణ శిక్ష వేయాలని కోరారు. కౌన్సిలర్లు జక్కుల అనిత, వాంకుడొత్ అనిత, పేర్ని స్వరూప, టి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షురాలు పల్లవి మాట్లాడుతూ.... జనగామ జిల్లా అంటేనే విరవనితలను కన్న తల్లి అని, మహిళా చైతన్యం జనగామ నుండే వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ సుల్తాన్ రాజా, డాక్టర్ ప్రీతి దయాళ్, జి. కృష్ణ, అబ్బాస్ లు మాట్లాడుతూ మహిళలు తల్లి నుండి చైతన్యం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, వేంపటి అజయ్, కొండ్రా ప్రవీణ్, అనిల్ చౌహాన్, అరుణ్, నవీన్ పాల్గొన్నారు.

## పేదలకు వరం ప్రధానమంత్రి జన ఔషది దుకాణాలు

- వారం రోజులు జన ఔషది సెలబ్రేషన్స్
- 50 నుంచి 90 శాతం తక్కువ ధరలో మందులు

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** దేశం లోని నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ, వైద్యం కోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి జన ఔషది ఔట్ లెట్స్ గొప్ప వరమని, ప్రతి ఒక్కరు బ్రాండెడ్ మందులను కాకుండా జనరిక్ మందులను వినియోగించాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటి డైరెక్టర్ జి.రామ్దాన్ అన్నారు. జన ఔషది వారోత్సవాల సందర్భంగా సోమవారం సెయింట్ మేరీస్ ఫార్మసి కాలేజీలో ఏర్పాటు చేసిన సెమినార్ లో మాట్లాడుతూ..దేశంలోని మొత్తం 743 జిల్లాల్లో 9 వేల జన ఔషది మందుల విక్రయ దుకాణాలు ప్రస్తుతం పనిచేస్తున్నాయన్నారు. బ్రాండెడ్ డ్రగ్స్ కన్నా 50 నుంచి 90 శాతం తక్కువ ధరలో జనరిక్ మందులు లభ్యమవుతాయని అన్నారు. బ్రాండెడ్ డ్రగ్స్కు జనరిక్ మందులకు తేడా ఏమీ ఉండదని, రెండు ఒకేలా పనిచేస్తామని తెలిపారు. ఔత్సాహికులు ప్రధాన మంత్రి జన ఔషది ఔట్ లెట్స్ ఏర్పాటు చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. ప్రస్తుతం 1790 రకాల మందులు జనరిక్ షాపుల్లో ఉన్నాయన్నారు. జన ఔషది సుగమ్ యాప్ ద్వారా మనకు దగ్గరిలోని ఔట్లెట్ ఎక్కడుందో తెలుసుకోవచ్చాన్నారు. చవకగా దొరికే జనరిక్ మందుల వినియోగంపై ప్రజల్లో




అవగాహన కల్పించే బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మురళీధర్, నోడల్ ఆఫీసర్లు సౌరబ్ జైస్వాల్, విజయభాస్కర్, గోపు రమణారెడ్డి, ఫార్మసి స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## న్యాయం చేయమని అడిగితే మాపైనే అక్రమ కేసులు

- న్యాయం చేయకపోతే కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటాం
- జంప రాజు

**వేలేరు మార్చి 06 (ప్రజా మంటలు):** అన్నదమ్ముల భూమి విషయంలో వేలేరు ఎస్సై నవీన్ కుమార్, అధికార పార్టీ మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్ తో చేయి కలిపి తమపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని కుంట జంపరాజు కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లీకుదుర్ల గ్రామ శివారులో మాకు 1 ఎకరం 17 గుంటల భూమి వారసత్వంగా సంక్రమించింది. ఇదే గ్రామానికి చెందిన కుంట సమ్మయ్య, భీమయ్య లు తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారం లో మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ కలుగజేసుకుని తమను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం పై స్థానిక పోలీసు స్టేషన్ లో పలుమార్లు పిర్యాదు చేయగా తమపైనే కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారసత్వ భూమిని ఇలాకునే ప్రయత్నం చేస్తున్నా, మాపై దాడులు చేస్తున్న ఇవేవీ పట్టించుకోకుండా తిరిగి మాపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్ పంపిస్తానని స్థానిక ఎస్సై బెదిరిస్తున్నట్లు ఆరోపణ చేశారు. మాకు న్యాయం చేయకపోతే మా కుటుంబ సభ్యులందరం కలిసి ఆత్మహత్య చేసుకుంటామని దయచేసి పై అధికారులు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**ఎస్.ఐ. నవీన్ కుమార్ వివరణ:**

వారసత్వంగా సంక్రమిస్తున్న ఇట్టి ఆస్తిని పంచుకునే





క్రమంలో పలుమార్లు తగువు లాడుకున్నారని ఇట్టి క్రమంలో పెద్ద మనుషులు చేసిన ఒప్పందం కూడా వినక పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కారని తెలిపారు. వారసత్వంగా వస్తున్న ఇట్టి ఆస్తిని సమానంగా పంచుకోవాలని తెలుపగా మరొకసారి ఘర్షణ చేసుకొని కొట్టుకోవడంతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. నవీన్ కుమార్ వెల్లడించారు.

## బుక్క మఠం సంతోష్ శాస్త్రికి 'వీరశైవ వైదిక పురోహిత రత్న' బిరుదు

**మెట్ పల్లి మార్చి 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి నిన్న రాత్రి హైదరాబాదులో సివి రామన్ అకాడమీ సంస్కృతిగా సేవా సంస్థ రుద్రాక్ష వైభవం వారు నిర్వహించిన



సువర్ణ కంకణ ధారణ సాహిత్య ఉగాది సంబరాల కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పట్టణ మార్కండేయ ఆలయ పురోహితులు బుక్క మఠం సంతోష్ శాస్త్రి కి 'వీరశైవ వైదిక పురోహిత రత్న' అనే బిరుదు తో పాటు సువర్ణ కంకణదారణతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం సభ్యులు మరియు పలువురు పట్టణవాసులు ఆయనను అభినందించారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వినతి

**మెట్ పల్లి మార్చి 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి కెమిస్ట్ అయిండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్



జగదీశ్వర్ గౌడ్ కి వినతిపత్రం అందించారు. గతంలో విధించిన మెడికల్ షాపు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ,(హోల్సేల్, రిటైల్) షాపులకు విధించిన లైసెన్స్ ఫీజు అదే విధంగా ఉంచాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గాజంగి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బండారి విజయకృష్ణ, కోశాధికారి చిలువేరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గరిపెల్లి సాగర్, దొంతుల రవి, కిషోర్, తాటికొండ చిరంజీవి, కోండూరి రాజేష్ పలువురు మెడికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ

**మెట్ పల్లి మార్చి 6 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఉర్దూ మీడియంలో ఏఐఎంఐఎం వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్



లను నాంపల్లి ఎమ్మెల్యే చాపర్ హుస్సేన్ మిరాజ్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ చదువులో ముందుండాలని మైనార్టీ లలో ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని అందుకు మీరు చదువుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గులాం హైమద్ హుస్సేన్, అబ్బాస్ సమీ ఎక్స్ డిప్యూటీ మేయర్, అఖిల్ ఫిరోజ్ , మెట్పల్లి గౌరవాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, అధ్యక్షులు ఎండి అఖిల్, గఫూర్ చందు, అబ్దుల్ ఘనీర్, రెహమాన్ , అమీర్, తూఫీస్, హరిఫ్, ఆఫీస్ తదితరులు మైనారిటీలు విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వం

**చిగురుమామిడి మార్చి 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల పరిధిలోని చిన్న ములకనూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని చిన్న ముల్కనూర్ బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కొంత మంది బి అర్ ఎస్ నాయకులు రాష్ట్రంలో మరియు దేశంలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, రాబోయే కాలంలో ఓడిపోతం అని భయపడి పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటుగా భావిస్తూ ఇలాంటి నీచపు పనులకు పాల్పడకుడదని హెచ్చరిస్తూ బిజెపి చిగురుమామిడి మండల పక్షాన ఖండిస్తున్నాం. చిన్న ములకనూర్ బస్టాండ్ నుండి దాదాపు 15 నుండి 20 గ్రామాల ప్రజలు బస్సుల కోసం నిరీక్షిసస్తూంటారు.రానున్న రోజుల్లో తీవ్రమైన ఎండల ప్రభావం ఉండబోతుందని గ్రహించి తాగు నీటి సౌకర్యం సమకురిస్తే స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ నీచమైన వ్యవహారం ప్రజలు ఎల్లప్పుడూ గమనిస్తుటారు. ఇట్టి మంచి సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థను తిరిగి యదావిధిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తం. ఈ కార్యక్రమంలో పోలోజు సంతోష్, బుదర్తి మహేందర్, దాసరి హరి కృష్ణ, పేసరు హరీష్, సిద్దంకి అనిల్, బూస చందు, సుప్రీత్, సాయి, సృజన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరి అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని గాజులపాటి మోక్షగున్న పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి అనాథ వృథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



పండ్లు బెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం చాలా తృప్తిగా ఉందన్నారు. వృద్ధులను చేరదీసిన ఆశ్రమ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వృద్ధులకు సేవ చేసేందుకు ప్రేరణ కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్ సంస్థ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మద్ది రవి కిరణ్, బండి రాజు, జోగు భాస్కర్, రాజశేఖర్ రంజిత్, దిలీప్, గుజ్జుల నాలిన్, రోహిత్, వాసిం, నరేంద్ర పవన్ , మను, నాని, అభి ఆలకుంట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 10న
# సైన్స్ టాలెంట్ హంట్ - 2023

**హన్మకొండ 06 మార్చి (ప్రజామంటలు):** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల వారోత్సవాల్లో భాగంగా సైన్స్ టాలెంట్ హంట్ 2023 ను, రాష్ట్రంలో ప్రప్రథమంగా మన వరంగల్ జిల్లాలో.. జిల్లా విద్యాశాఖ మరియు వరంగల్ రీజనల్ సైన్స్ సెంటర్, సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సైన్స్ టాలెంట్ హంట్ 2023 యొక్క లెవెల్-2 పోటీలు 10.03.2023, శుక్రవారం రోజున హంటర్ రోడ్ లోని రీజినల్ సైన్స్ సెంటర్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని వరంగల్ జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డా. కట్ల శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. లెవెల్ 1 ఆన్లైన్ పరీక్ష లో మొదటి 67 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఈ శుక్రవారం లెవెల్ 2 పోటీలు నిర్వహిస్తున్నట్లు డిఈఒ వాసంతి తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి డా. కట్ల శ్రీనివాస్ 98488-78455 ని సంప్రదించాలని సూచించారు.



## జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు కేటాయించి
# ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వినతి

**జనగామ మార్చి 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య కి జనగామ జిల్లా జర్నలిస్టుల తరఫున జర్నలిస్టులు మంగ శంకర్, (మరెడి వినయ్ కుమార్) కలిసి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి



ఇల్లులు కట్టించి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జర్నలిస్ట్ వృత్తినే నమ్ముకుని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వుండి సమాచార సేకరణలో నిరంతరం రాత్రనక పగలనక ప్రాణాలను పణంగా పెట్టి జర్నలిస్టు వృత్తినే నమ్ముకున్న చాలామంది జర్నలిస్టులు ఉండటానికి సొంత ఇల్లు లేక అద్దెనివాసంలో ఉంటూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను గమనించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులను, స్వీపర్‌లను సన్మానించిన డిపో మేనేజర్

**హుస్నాబాద్ 06 మార్చి (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిరోజు బస్సుల్లో ప్రయాణించే మహిళా ఉద్యోగులను, బస్టాండ్ ఆవరణ శుభ్రం చేసే స్వీపర్



మహిళలను డిపో మేనేజర్ వెంకటేశ్వర్ సిబ్బందితో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి పుష్పగుచ్చాలను అందించారు. అదేవిధంగా బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు పుష్పగుచ్చాలను అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్సు డిపోలో స్పోర్ట్స్ లో గెలుపొందిన మహిళా కండక్టర్లతో పాటు ముగ్గురు బెస్ట్ టికెట్ మహిళా కండక్టర్లను డిపో మేనేజర్ వెంకటేశ్వర్ శాలువాలతో ఘనంగా సన్మానించి గిఫ్ట్ ప్యాక్లను అందించారు. డిపోను లాభాలలో నడిపించే విధంగా మహిళా కండక్టర్లు కృషి చేయాలని తెలిపారు. ప్రతి బస్ టికెట్ లో అందరి జీతాలు ముడిపడి ఉంటాయన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కి
# కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**చిగురుమామిడి మార్చి 06 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి రెండు కిలోమీటర్లు తారు రోడ్ నిర్మాణానికి కోటి యాభై లక్షలు రూపాయలు మంజూరు చేసినందున హనుమకొండలోని ఎమ్మెల్యే



నివాసంలో కలసి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవి ఉపసర్పంచ్ ముంజ శిరీష ప్రకాష్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన రమేష్ రైతుబంధు అధ్యక్షులు ముంజ వెంకన్న వార్డు సభ్యులు మహేందర్, రవీందర్, బిఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి, అచ్చ రవీందర్, మాధవరెడ్డి, అంజిరెడ్డి బాబు, మునీందర్ స్వామి, షరీఫ్, చంద్రయ్య, కృష్ణ, లక్ష్మయ్య, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




శ్రీ కల్ప ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా లోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ఈ వేడుకలు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న 20 మంది మహిళలను సన్మానం. పాల్గొన్న శ్రీ కల్ప ఆర్గనైజషన్ చైర్మన్ ఆలేటి కల్పలత, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, కౌన్సిలర్ అనిత వాంకుడోత్, జనగామ ఎస్.ఐ. రఘుపతి.

# పొలాసలో ఘనంగా పంచకుండాత్మక హోమం

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో సోమవారం పంచకుండాత్మక హోమం రుత్వికులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ లలితమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు రెండవరోజు నవకలష స్నాపణం, ద్వారతోరణం,ధ్వజ, కుంభారాధన, బధ్రమండలార్చన, చతుషష్టి కలశస్నపనం, నిత్యపూర్ణహుతి,మహిళలచే శ్రీ లలితా సహస్ర పారాయణం, బలిహరణం, ఉదయం ట్రస్టీలచే, సాయంత్రం భక్తులచే హోమం నిర్వహించారు. కార్యక్రమాలు జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు నంబి వేణుగోపాల చార్య కౌశిక ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితులు తిగుళ్ల విషు శర్మ, రుత్వికులు హోమం నిర్వహించారు. "అమ్మను మించిన దైవమున్నదా ఆత్మను మించిన అర్థమున్నదా... జగమే పలికే శాశ్వతసత్యమిదే.. అందరిని కాపాడే అమ్మ ఒక్కతే... లలితమాత ఒక్కతే" అంటూ భక్తులు, సుహాసినిలు లలితా మాతను వేడుకుంటూ భజనలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉటూరి శ్రీనాథ్, గంప రాము, పాంపట్టి రవీందర్, పాంపట్టి నాగేందర్, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, సత్తయ్య, బందారి లక్ష్మీనారాయణ, బూస గంగారాం, సారంగాపూర్ మాజీ ఎంపిపి కాలగిరి బాపురెడ్డి, పెద్ది అశ్విని, ఉటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, మార కైలాసం, రాజేశం, హరిప్రియ, శైలజ, శ్రీనివాస్, శివప్రసాద్, సత్యనారాయణ, కైలాసం లతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్

**జగిత్యాల మార్చ్ 06 (ప్రజామంటలు):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరందం గారు పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని గీత భవన్ లో మున్సిపల్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రజలను సిబ్బందిని శాలువాలతో సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు 50% రిజర్వేషన్లు కల్పించిందన్నారు. వీటికి తోడు జనరల్ స్థానాల్లోనూ మహిళల పోటీ పడడం వల్ల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎక్కువగా మహిళ ప్రతినిధులే ఉన్నారన్నారు. మహిళలు కేవలం గృహిణి కాకుండా అంతరిక్షం వరకు వెళ్లే స్థాయికి ఎదిగారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందించే పావలా వడ్డీ రుణాల కు సంబంధించిన రూ.4 కోట్లు వడ్డీ మాఫీ ద్వారా వచ్చిన నిధులను త్వరలోనే మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్గోలి శ్రీనివాస్ కమిషనర్ డాక్టర్ నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శిరోమణి
# పురస్కారం అందుకున్న ప్రొఫెసర్ జ్యోతి రాజా

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** సృజన ఆర్ట్ క్రియేషన్స్ సౌజన్యంతో సాహిత్యం, కళా, సేవా రంగాల ప్రముఖులకు, మహిళా శిరోమణి పురస్కారం 2023 సత్కారాలను ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు బొగ్గులకుంట లో జరిగిన కార్యక్రమాల్లో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అందజేశారు. ప్రొఫెసర్ జ్యోతి రాజా కు మహిళా శిరోమణి అవార్డును ప్రధానం చేశారు. ఈ ఆత్మీయ సత్కారం కార్యక్రమానికి హాజరైన పలువురు విశిష్ట అతిథులు ఈసందర్భంగా ప్రొఫెసర్ జ్యోతి రాజా చేస్తున్న సేవలను కొనియాడారు. శ్రీ దీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వేలాదిమంది విద్యార్థులకు, యువతకు అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించి, టీవీ ప్రసార మాధ్యమాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న జ్యోతి రాజా సేవలను సమాజానికి ఎంతో ముఖ్యమని అతిథులు పేర్కొన్నారు .ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని, మరిన్ని సేవా కార్యక్రమాల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు, ప్రోత్సాహం ఇస్తుందని అవార్డు గ్రహీత జ్యోతి రాజా పేర్కొన్నారు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన కళాకారులకు జ్యోతి రాజా మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రమ్య, సముద్రాల శ్రీదేవి, డాక్టర్ ఎస్ రామచంద్ర రావు, కృష్ణచార్యులు, సెక్రెటరీ ఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి
# రావు పద్మ వారసుడు దేశిని సదానందం?

**హన్మకొండ మార్చి 06 (ప్రజామంటలు):** బిజెపి పార్టీ లో అంతర్గంగా పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మార్పిడిలో భాగంగా హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ వారసుడు దేశిని సదానందం ముందంజ లో ఉన్నట్లు కార్యకర్తలు ఆశభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న హన్మకొండ జిల్లా కార్యవర్గంలో అనేక పదవులు నిర్వహించింది దేశిని మాత్రమే. రెండుసార్లు కమలాపూర్ మండల అధ్యక్షులుగా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా, హుజురాబాద్ అసెంబ్లీకి రెండుసార్లు కన్వీనర్ గా జిల్లా విభజన తర్వాత వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులుగా అలాగే ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. జిల్లాలో అనేక కార్యక్రమాలకు ఇంచార్జీగా వ్యవహరించి విజయవంతంగా పూర్తి చేసిన ఘనత అతనిది. ఉదా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ర్యాలీ అయిన, బండి సంజయ్ పాదయాత్ర సభగాని మరియు అస్సాం ముఖ్యమంత్రి సభలను విజయవంతం చేయడంలో సదానందం పాత్ర కీలకం. కార్యకర్తల నుండి డివిజన్ అధ్యక్షుల వరకు నాయకులతో మంచి సంబాధాలు కొనసాగిస్తు సౌమ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. నిత్యం కార్యకర్తలతో మమేకం అయి అందుబాటులో ఉందటం తో పాటు మంచి వక్త, అర్థ బలం మరియు అంగబలం ఉన్న వ్యక్తి జిల్లా కార్యవర్గంలో ఇన్ని పదవులు నిర్వహించిన వారు ఎవరు లేరనేది కార్యకర్తల మనోగతం.



## ప్రజావాణిలో కలెక్టర్‌కు
# బతికేపల్లి సర్పంచ్ శోభారాణి వినతిపత్రం

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల పట్ల చిన్న చూపు చూస్తున్నదని, అలాగే గ్రామపంచాయితీలకు ప్రభుత్వం నిధుల విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని వెంటనే నిధులు విడుదల చేయాలని జగిత్యాల జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు, పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషాను కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ శోభారాణి సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను నెల నెల విడుదల చేసీ గ్రామాలాభివృద్ధికి సహకరించాలని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన చెక్కులు ట్రెజరీల్లో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శోభారాణి జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషాను కోరారు.



## పాఠశాల ప్రాంగణంలోని నర్సరీ, పల్లె పకృతి వనం
# మార్చాలని గ్రామ యువత వినతి

**భీమదేవరపల్లి మార్చి 06 (ప్రజామంటలు):** మాణిక్యపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పకృతివనం, నర్సరీలను మార్చి వేరే స్థలంలో ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్



కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో భాగంగా రన్నింగ్, షార్ట్ పుట్ ఇతర క్రీడల ప్రాక్టీస్ చేయవలసి ఉన్నది. కానీ పాఠశాల ఆవరణలో నర్సరీ, పకృతివనం ఉన్నందున సాధ్యపడటం లేదని అన్నారు. బడిలో చదువుతున్న పిల్లలు పాములు, తేళ్లకు, కుక్కలతో భయందోళనకు చెందుతున్నారని అన్నారు. ఈ సమస్యను వారం రోజుల్లో పరిష్కారం చేయాలని, లేని యెడల గ్రామ యువత ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్యపూర్ గ్రామ యువత పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన
# ఎస్.ఐ. డి. నరేష్ యాదవ్

**తరిగొప్పుల మార్చి 06 (ప్రజామంటలు):** మండల కేంద్రము లోని రెయిన్ బో యుత్ ఆద్వర్యంలో అక్కరాజుపల్లి బస్టాండ్ ఆవరణంలో ఎండాకాలం




దృష్టి లో పెట్టుకొని బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎస్.ఐ. డి. నరేష్ యాదవ్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, సర్పంచ్ అమెరికా శెట్టి వీరేందర్, ఉప సర్పంచ్ రమేష్, అనుపు, రవీందర్, తరుణ్, అక్తర్, పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండలంలో జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, సంక్షేమ శాఖ మంత్రి సతీమణి ఎల్ఎం



చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధా రాణి ఎంపీపీ లక్ష్మి జిల్లా జాగృతి అధ్యక్షురాలు జమున, మండల పార్టీ అధ్యక్షుడు రాంచంద్రరావు, ఏఎంసి మాజీ చైర్మెన్ కృష్ణరెడ్డి, వివిధ గ్రామాల మహిళ సర్పంచ్లు, మండల ప్రజా ప్రతినిధులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# మిల్లెట్స్ వినియోగంతో ఆరోగ్యం భద్రం

**ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయికుమార్**

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకై మిల్లెట్స్ అవసరాన్ని తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ ఏడాదిని మిల్లెట్స్ సంవత్సరంగా గుర్తించిందని , ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు మిల్లెట్స్( చిరుధాన్యాలు ) వినియోగించాలని ప్రముఖ సద్గురు శ్రీశ్రీశ్రీ



సాయి కుమార్ జీ పేర్కొన్నారు. ఆర్గానిక్ వస్తువులు, మిల్లెట్స్ విక్రయించే ఇఛ్చా స్టోర్ ను ఆదివారం ఆయన పద్మారావునగర్ లో ప్రారంభించారు. కల్తీ వస్తువులు పెరిగిపోయిన ప్రస్తుత కాలంలో ఆర్గానిక్ ఆహార పదార్థాల ఆవశ్యకతపై ప్రజలు ఆలోచించడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో సాయి భక్తులు, సత్సంగ్ సభ్యులు, స్థానిక నాయకులు, స్టోర్ నిర్వాహకులు లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కోరట్ల లోని విశ్వశాంతి హై స్కూల్లో ముందస్తు హోలీ వేడుకల సందర్భంగా స్కూల్ కరస్పండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్ రంగుల మయం కావాలని ఈ హోలీ అందరి జీవితాల్లో ఆనందాలను నింపాలని పేర్కొన్నారు. పాల్గొన్న ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు

# బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే వొడితల

**ఎల్కతుర్తి మార్చి 06 (ప్రజామంటలు):** ఇటీవల యాక్సిడెంట్లో కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బిక్షపతి మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం



తీసుకున్న బిక్షపతికి ఈరోజు హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ బిక్షపతి భార్య పద్మ కు పార్టీ ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, బిఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, కోతులనడుమ గ్రామ సర్పంచ్ రజిత దేవేందర్ రావు, ఉప సర్పంచ్ తిరుపతి వార్డు సభ్యులు రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పనపై నిరాహార దీక్షకు

## వినూత్న మద్దతు తెలిపిన బోగోజీ ముకేశ్ ఖన్నా


**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** ఈ నెల శుక్రవారం 10వ తేది ఢిల్లీలో భారత్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్




మంతర్ వద్ద మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో నిరాహార దీక్ష చేస్తున్న సందర్బంగా కవితక్క వీరాభిమాని, బోగోజీ ముకేశ్ ఖన్నా ఎమ్మెల్సీ కవిత కి వినూత్నంగా పోస్ట్ కార్డు వ్రాసి నిరసన విజయవంతం కావాలని మద్దతు తెలుపారు.

## పద్మారావునగర్‌లో సాయి భక్తుల సత్సంగ్

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** పద్మారావునగర్ డా. సాయికుమార్ వ్యాధి నివారణ ఆశ్రమ్ లో ఆదివారం సాయి భక్తుల సత్సంగ్ కార్యక్రమం



నిర్వహించారు. ఈసందర్బంగా సద్గురు శ్రీసాయి కుమార్ జీ సాయిబాబా లీలలపై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ప్రస్తుత యాంత్రిక జీవన కాలంలో ఒత్తిడి నుంచి బయట పడేందుకు గాను యోగా ఎంతో ఉపకరిస్తుందని, ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవర్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో వందలాది మంది సాయి భక్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు.

## ఆకట్టుకున్న సంగీత విభావరి

**ధర్మపురి మార్చి 06 (ప్రజామంటలు):** శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం పక్షాన నిర్వహిసున్న సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఆది వారం రాత్రి దేవసానంలో ని శేషప్ప



కళా వేదికపై, ప్రముఖ ఆకాశవాణి, టివి గాయకులు గుండి జగదీశ్ శర్మ, ఐ. శివప్రియలచే నిర్వహించబడిన సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు అలవోకగా చేసిన గానం రసజ్ఞ లైన శ్రోతలను రంజింప జేసింది. ప్రధానంగా త్యాగరాజ కృతులు, అన్నమయ్య కీర్తనలు, సినీ భక్తిరస ప్రధాన తదితర పాటలు సంగీతజ్ఞులను పరవశులు చేశాయి. దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు సంగీతరత్న కొరిడె నరహరి శర్మ నిర్వహించిన కార్యక్రమంలో దేవస్తానం ఈ ఓ శ్రీనివాస్ పునరుద్దరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు కళాకారులను సత్కరించారు.

# శ్రీహరి కుటుంబానికి ఆర్థిక సాయం

**గొల్లపల్లి మార్చి 06 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల%శీ% అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిలకమారి శ్రీహరి (34) కి అనారోగ్య దృష్ట్యా అతని ఎడమ కాలు తొలగించగా చికిత్స చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సామాజిక సేవకుడు చౌటపల్లి తిరుపతి సోషల్ మీడియాలో అర్థిక సహకారమ్ కోసమ్ సోషల్ మీడియా ద్వారా అభ్యర్థించగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ముంబైకి చెందిన పుట్టపాక నరేష్ అసుపత్రి యాజమాన్యమ్ తో మాట్లాడి 80,000/- బిల్లు తగ్గించారు. అలాగేముంబై కి చెందిన ఆసం ఆనంద్ బందు మిత్రుల ద్వారా సేకరించిన రూపాయలు 18200/- మరియు 5606/- కూరపాటి నరేష్ మిత్రబృందమ్ గార్లు పంపించిన రూపాయలు ఈరోజు చిలకమారి శ్రీహరి కుటుంబ సభ్యులకు అందించారు అలాగే దాతలు స్పందించి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని ఈ సందర్భంగా చౌటపెల్లి తిరుపతి కోరారు. ఇట్టి సహకారం అందించిన పుట్టపాక నరేష్, ఆసం ఆనంద్, కూరపాటి నరేష్ లకు మరియు వారి మిత్రులకు ఈ సందర్భంగా శ్రీహరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అర్థిక సహకారమ్



అందించవలసిన ఫోన్ నంబర్ 77158 20192. ఈ కార్యక్రమంలో చౌటపల్లి రఘునందమ్, అంకం రవి, అంకం సతీష్, సామల వీరస్వామి, ఎనగందుల సాయి కృష్ణ పాల్గొన్నారు.

# యాక్షన్ చిత్రంగా ధమ్కీ

పలక్‌నుమాదాస్ సినిమాతో మంచి హిట్ అందుకుని మాస్ కా దాస్ గా మారిన యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిత్రంలో హీరోగా కనిపిస్తూనే.. మరోవైపు దర్శకత్వం వహిస్తున్న చిత్రం ధమ్కీ. ఈయన సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. అయితే ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడీ కుర్రహీరో. అలాగే షూటింగ్ పనుల్లో పడి చాలా బిజీగా మారిపోయాడు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ డాలరు పిలగా.. అంటూ సాగే ఓ లిరికల్ సాంగ్ ను ఈరోజు రిలీజ్ చేయబో తుంది చిత్రబృందం. ఈరోజు వైజాగ్ లోని గీతమ్ యూనివర్సిటీలో సాయంత్రం ఆరు గంటలకు లాంచ్ కాబోతున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన నివేదా పేతురాజ్ కనిపించబోతోంది. పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 17వ తేదీన విడుదల చేయాలని మొదటి అనుకోగా వివిధ కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వాయిదా పడింది.తెలుగు తమిళ్ హిందీ మలయాళ కన్నడ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. వన్మయే క్రియేషన్స్ మరియు విశ్వక్ సేన్ సినిమాస్.. ఈ ధమ్కీ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో రావు రమేష్ రోహిణి మొల్లేటి అజయ్ తదితర ప్రముఖ నటులు నటిస్తున్నారు. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. గతేడాది నవంబర్ లో ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను గ్రాండ్ గా రిలీజ్ చేశారు. నటసింహం నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఈ ట్రైలర్ ను లాంచ్ చేశారు.ఈ సినిమా ట్రైలర్ కు ప్రేక్షకులకు విశేష స్పందన వచ్చింది. ఫలక్ నుమా దాస్ సినిమాతో మంచి హిట్




అందుకొని మాస్ కా దాస్ గా పేరు తెచ్చుకున్న విశ్వక్ సేన్... ఈ మధ్య కేవలం మాస్ చిత్రాలే కాకుండా థ్రిల్లర్ లవ్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమాలు కూడా చేస్తున్నాడు. తాజాగా ఆయన మరోసారి ధమ్కీ సినిమాతో మాంచి యాక్షన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే.

## బలగం సినిమాపై మంచి టాక్స్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు వరుస హిట్ సినిమాలతో జోరు మీద ఉన్నాడు. తాజాగా వారసుడుతో వచ్చి మంచి విజయాన్ని అందుకున్న ఈ ప్రొడ్యూసర్. . ఇక వేణు టిల్లు దర్శకత్వంలో వచ్చిన బలగం అనే సినిమాతో మరో మంచి విజయాన్ని అందుకున్నారు. చిన్న సినిమాగా విడుదల అయిన ఈ మూవీ... విజయవంతంగా పాజిటివ్ టాక్ తో ముందుకెళ్తోంది. బాక్స్ ఆఫీసు వద్ద కలెక్షన్లు పెరిగాయి. ఇదిలా ఉంటే బలగం సినిమాపై దిల్ రాజు ఎందుకు స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్య కళ్యాణ్రామ్ ప్రధాన పాత్రలు పోషించారు. తెలంగాణ సంస్కృతి అక్కడి ఆచారాలు... ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. ఇక ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రాగా... మౌత్ టాక్ తో భారీ వసూళ్లు వస్తున్నాయి. ఈ సినిమా కోసం దిల్ రాజు ప్రమోషన్స్ కూడా చేశారు. అయితే తను కథని నమ్మాను కాబట్టి... ఫలితంపై నమ్మకంతో ఈ సినిమా చేసినట్లు తెలుస్తుంది. 'బలగం' చిత్రాన్ని దిల్ రాజు వారసులు హన్షిత్ హర్షిత్.. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్పై నిర్మించారు. ప్రియదర్శి కావ్య కళ్యాణ రామ్ కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్



సిసిరోలియో మ్యూజిక్ అందించారు. ఇక బలగం సినిమా కలెక్షన్స్ శనివారం కన్న ఆదివారం కాస్త బెటర్ గా కనిపించాయి. అంటే చిన్న సినిమాతో దిల్ రాజు దర్శకుడు వేణు సక్సెస్ కొట్టేసినట్లే. కేవలం 3 కోట్ల రూపాయలతో ఈ సినిమాను తెరకెక్కించారు.

## ఎన్టీఆర్ సరసన నటించినున్న జాన్వీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వంలో రాబోతున్న సినమా ఎన్టీఆర్30 నుంచి కొత్త అప్డేట్ వచ్చేసింది. సినిమా హీరోయిన్ పై ఇప్పటివరకు వచ్చిన రూమర్స్‌ను నిజం చేస్తూ మూవీ టీం అప్ డేట్ రిలీజ్ చేసింది. ఎన్టీఆర్30 సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా టాలీవుడ్ లో అరంగేట్రం చేస్తున్నట్లు సినిమా యూనిట్ కన్ఫర్మ్ చేసింది. జాన్వీ కపూర్ 26వ బర్త్ డే సందర్భంగా సినిమా పోస్టర్ ను విడుదల చేసింది. దీంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. శ్రీదేవి కూతురుగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన జాన్వీ తల్లి పేరుకు తగ్గ న్యాయం చేస్తుందా లేదా చూడాలి. సినిమా పోస్టర్ ను మూవీ టీంతో పాటు జాన్వీ కపూర్ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. 'ఎన్టీఆర్ తో నటించాలన్న నా కల నెరవేరింది. బిగ్ స్క్రీన్ పై ఆయన పక్కన చూసుకోవడానికి వెయిట్ చేస్తున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ప్రస్తుతం ఎన్టీఆర్ 30 ప్రీ ప్రోడక్షన్ వర్క్‌ను జరుపుకుంటోంది. ఈ సినిమాలో కీలకరోల్‌లో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నట్లు టాక్. నందమూరి తారక రత్న ఆర్ట్స్ పై నందమూరి కళ్యాణ్ రామ్ ప్రెజెంట్ చేస్తున్నాడు. ఈ సినిమా 2024 ఏప్రిల్ 5న పాన్-ఇండియాగా విడుదల కానుంది.




### శ్రీరామ్ ఆదిత్యతో

## శర్వానంద్ సినిమా

శర్వానంద్ సినీ కెరీర్ ఒక అడుగు ముందుకు వేస్తుంటే, నాలుగు అడుగులు వెనక్కి పడుతుంది. ఒక హిట్టు పడిందని సంతోషించేలోపే నాలుగైదు ప్లాపులు వెనకాల వచ్చి చేరుతున్నాయి. కావాల్సినంత నటన, కష్టపడే తత్వం రెండూ ఉన్నా శర్వానంద్‌కు లక్ మాత్రం కలిసి రావట్లేదు. కొత్త కొత్త కథలు ట్రై చేస్తున్నా ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత శర్వాకు 'ఒకే ఒక జీవితం' కాస్త ఉపశమనం ఇచ్చింది. కమర్షియల్‌గా పెద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించకపోయినా.. శర్వాకున్న బ్యాడ్‌లక్ మచ్చను తొలిగించింది. ఇక ఇటీవలే ఎంగేజ్‌మెంట్‌ను కూడా చేసుకుని కొత్త జీవితంలోకి



అడుగుపెట్టడానికి ముస్తాబవుతున్నాడు. ఇదిలా ఉంటే ఒకే ఒక జీవితం వచ్చి ఇప్పటికే అర్ధ సంవత్సరం అవుతుంది. కాని ఇప్పటివరకు శర్వా తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఎలాంటి క్లారిటీ ఇవ్వ లేదు. కాగా తాజాగా ఆయన తదుపరి సినిమాకు సంబం ధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజైంది. శర్వా తన తదుపరి సినిమాను శ్రీరామ్ ఆదిత్యతో చేయబోతున్నాడు. ఈ సినిమాలో శర్వా బిజినెస్ టైకూన్‌గా కనిపించనున్నట్లు తెలుస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజి విశ్వప్రసాద్, వివేక్ కూచిబోట్ల సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనుంది.

# కొత్తకొండ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి మార్చ్ 06 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. హెచ్ఎం సునీతారాణి, రాణి,





సుమాదేవి ముగ్గురు మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సునీతా రాణి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందున్నారని, నింగి నుండి నేల వరకు మహిళలు ముందంజలో వున్నారన్నారు. సేవలో మదర్ థెరిసా, అంతరిక్షంలో కల్పనా చావ్లా, సునీత విలియమ్స్, మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ, మహిళా ఐపిఎస్ కిరణ్ బేడీలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమంలోని ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల మార్చి 06 (ప్రజామంటలు):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో



వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36. ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్. మంద మకరంద్, కోరుట్ల ఆర్డీఓ వినోద్ కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ కాలేజీలో మహిళా దినోత్సవం

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో సోమవారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.ఎన్.హేమలత



మాట్లాడుతూ....శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రపంచం రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నప్పటికి ఇంకా కొన్ని దేశాలు, ప్రాంతాల్లో మహిళలపై వివక్ష కొనసాగుతుండటం బాధకరమన్నారు. ఒక తల్లి, ఒక సోదరి, ఒక భార్యగా ఇంటికి ఓ వెలుగు లాగా పనిచేసే మహిళను పూజించే సంప్రదాయం మన దేశంలో అనాధిగా ఉందన్నారు. ఒకప్పటిలా కాకుండా ప్రస్తుతం మహిళలు కూడ పురుషులతో సమానంగా ఉద్యోగ, వ్యాపారాలు చేస్తూ, కుటుంబంలో తమ వంతు బాధ్యత తీసుకోవడం శుభపరిణామమన్నారు. ఈసందర్భంగా కాలేజీకి చెందిన అద్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది అంతా కలిసి పలు ఆటలు ఆడారు. బ్లో క్యాండిల్ గేమ్, ఫిక్షనరీ గేమ్ లతో సందడి చేశారు. కార్యక్రమంలో అద్యాపక సిబ్బంది ఏ.విద్యాజ్యోతి, వినూత, శ్రీవర్ష, డా.రజియా సుల్తానా, కిష్టమ్మ, జ్యోత్స్న, పూజా, ఉమారాణి, రజని, సురేఖ, మమత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును తవ్వారు... పూడ్చడం మరిచారు

**సికింద్రాబాద్ మార్చి 06 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ భోలక్ పూర్ హనుమాన్ ఆలయం ఇం.నెం.6-4-369/12 సమీపాన గత



2 నెలల క్రితం మంచినీటి లీకేజీ సమస్య విషయమై వాటర్ వర్క్స్ సిబ్బంది రోడ్డు మధ్యలో తవ్వారు. కాని మరమ్మతు పనులు ముగిసిన తర్వాత ఇప్పటివరకు తవ్విన రోడ్డును పూడ్చకపోవడంతో ఆ దారి వెంట వెళ్ళే జనాలు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సార్లు ప్రమాదాలు కూడ జరుగుతున్నాయి. వాటర్ వర్క్స్ సిబ్బందికి, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com